RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

మహాని న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

శుక్రవారం 20 నవంబర్ 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 13 | సంచిక : 174 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



వచ్చే 20 ఏళ్ల పెట్టుబడుల్లో ‘ఇండియా ఫస్ట్’!

- పరిశ్రమలకు ప్రధాని మోదీ కీలక పిలుపు
- వ్యవసాయ అనుబంధ రంగాల్లో పెట్టుబడులు పెంచండి..
- స్వదేశీ ఉత్పత్తుల నాణ్యతతో ప్రపంచ మార్కెట్లను గెలవండి
- ఉద్యోగుల వేతనాలు పెంచుతున్నారా?
- పన్ను రాయితీల ప్రయోజనాలు కార్మికులకూ అందాలి



భారత ప్రజాస్వామ్యం పవిత్రమైనది

- ఎన్నికలను బహిష్కరిస్తే అంతం: రాహుల్ గాంధీ
- ఓటములు ఎదురైనా పోరాటం ఆపేది లేదు..
- ఎన్నికల వ్యవస్థలో లోపాలపై ప్రజలకు వివరిస్తాం
- మోదీ సర్కారుపై జైరాం రమేశ్ విమర్శలు..

రేషన్ కార్డు లేకపోయినా

జీవిత బీమా



- 2029లో రాష్ట్రంలోనే కాదు.. సిద్దిపేటలోనూ కాంగ్రెస్ జెండా ఎగురుతుంది
- సిద్దిపేట అభివృద్ధికి రూ.550 కోట్లు కేటాయించాం
- ప్రజలు కోరిన నాయకుడికే టికెట్.. గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తా
- కేసీఆర్, హరీశ్‌రావు కుటుంబాల ఆస్తులపై సీఎం తీవ్ర విమర్శలు
- సిద్దిపేటలో ఇందిరమ్మ బీమా పథకం ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి
- ప్రతి అర్హత గల కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత జీవిత బీమా

సిద్దిపేట

2029 ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా సిద్దిపేట గడ్డపైనా కాంగ్రెస్ జెండా ఎగురుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోందని పేర్కొన్నారు. పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. సిద్దిపేట అభివృద్ధి పనుల కోసం తమ ప్రభుత్వం రూ.550 కోట్ల నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. సిద్దిపేట గడ్డ కాంగ్రెస్ అడ్డా అని పార్టీ కార్యకర్తలు నిరూపించారని రేవంత్‌రెడ్డి అన్నారు. 2004లో వార్డు సభ్యుడిగా కూడా గెలవని హరీశ్‌రావు.. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సహకారంతో మంత్రి అయ్యారని - మిగతా3లో



మిగులు జలాలపై హక్కులు రావు

- కొత్త ప్రాజెక్టులకు ముందస్తు అనుమతి తప్పనిసరి
- ఏపీ, తెలంగాణకు కీలక సూచనలు..
- అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టవద్దని స్పష్టీకరణ
- ట్రిబ్యునల్-2 అవార్డు వచ్చే వరకు చట్టబద్ధ విధానాలు పాటించాలని ఆదేశం
- మిగులు జలాల అంచనాతో నీటిపై హక్కులు రావని తేల్చిచెప్పిన బోర్డు



భారత్-జపాన్ బంధం మరింత బలోపేతం!

- రక్షణ రంగంలో కీలక ఒప్పందాలకు వేగం..
- ‘యూనికార్న్’ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి
- స్టెల్త్ మాస్ట్ సాంకేతికత అభివృద్ధికి సహకారం..
- సముద్ర భద్రత, నౌకాదళ ఆధునికీకరణపై కీలక చర్చలు

రహదారులే ఆర్థికాభివృద్ధికి

పునాది

- మంచి రహదారులు దేశాల అభివృద్ధికి కీలకం
- మంచి రోడ్లు లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందదు: సీఎం రేవంత్‌రెడ్డి
- 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- పారిశ్రామిక క్లస్టర్ల అనుసంధానానికి బలమైన రహదారుల నెట్‌వర్క్
- రోడ్డు ప్రమాదాలపై గడ్కరీ అందోళన..
- ఎన్‌హెచ్-65ను ఆరు వరుసలుగా విస్తరించాలని కోమటిరెడ్డి విజ్ఞప్తి



హైదరాబాద్

మంచి రహదారులు లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందలేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని వెల్లడించారు. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్‌ఐసీసీలో నిర్వహిస్తున్న ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సును కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభించారు. ‘కనెక్టింగ్ రోడ్స్ క్రియేటింగ్ టుమారో’ అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు - మిగతా3లో

సీఎం మాటల్లో వజన్ లేదు..

చేతల్లో విజన్ లేదు

- సిద్దిపేట సభలో విమర్శలకు బీఆర్ఎస్ నేత కౌంటర్
- పెండింగ్ అభివృద్ధి పనులపై సమాధానం చెప్పాలని డిమాండ్
- శ్రీకాంతాచారి తల్లికి కేసీఆర్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని గుర్తుచేసిన హరీశ్
- రైతుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శ



హైదరాబాద్

సిద్దిపేట బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. సీఎం మాటల్లో వజన్ లేదని, చేతల్లో విజన్ కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఉపయోగపడే అంశాలను పక్కనపెట్టి రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆరోపించారు. ఈ మేరకు గురువారం ‘ఎక్స్’ వేదికగా పోస్టు చేశారు. ముఖ్యమంత్రి ప్రసంగంలో ప్రగల్భాలు తప్ప ప్రజల సమస్యల ప్రస్తావన లేదని హరీశ్‌రావు విమర్శించారు. కరవు పరిస్థితులతో - మిగతా3లో



గ్రూప్ రిజర్వేషన్లపై బెర్తుల పరిమితి తొలగింపు

- రైల్వే కొత్త నిబంధనలు
- బల్క్ టికెట్ల బుకింగ్ నిబంధనలను సవరించిన సౌత్ వెస్ట్రన్ రైల్వే
- గ్రూప్ బుకింగ్స్‌కు గరిష్ఠ బెర్తుల పరిమితిని పూర్తిగా ఎత్తివేత
- స్టేషన్ మేనేజర్లు, చీఫ్ రిజర్వేషన్ సూపర్‌వైజర్లకే అనుమతి ఇచ్చే అధికారం

సైనిక చర్యపై రాజకీయ రగడ



- ఆపరేషన్ సిందూర్‌పై కుంభకోణం ఆరోపణలు.. మంత్రి వ్యాఖ్యలతో దుమారం
- రాఫెల్ ధరలపై వివాదాస్పద వ్యాఖ్యలు
- మంత్రి తీరుపై బీజేపీ తీవ్ర అభ్యంతరం
- సభలో నిరసన.. బయట విమర్శల దాడి



బాలల రక్షణకు ప్రత్యేక జాగ్రత్తలు

- మానవ అక్రమ రవాణా బాధితుల రక్షణకు హైకోర్టు మార్గదర్శకాలు
- బాధితులు, నిందితులకు వేర్వేరు వసతి కేంద్రాలు ఏర్పాటు చేయాలి
- పోలీసుల నుంచి విద్యాసంస్థల వరకు 11 విభాగాలకు కీలక ఆదేశాలు
- బాధితులకు వైద్యం, న్యాయసాయం, పునరావాసం కల్పించాలని స్పష్టీకరణ



బర్డ్‌ఫ్లూ కట్టడికి స్వదేశీ వ్యాక్సిన్

- భారత్ శాస్త్రవేత్తల కీలక ముందడుగు!
- హెచ్5ఎన్1 వైరస్‌ను ఎదుర్కొనేందుకు తొలి దేశీయ టీకా అభివృద్ధి
- నవంబర్ 20న దేశానికి అంకితం చేయనున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

మహాన్ న్యూస్

ఇందిరా గాంధీ ఆశయాలకు అనుగుణంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం







మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక చీఫ్ ఎడిటర్. తెలంగాణా స్టేట్. హైదరాబాద్. హైదరాబాద్: భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మూసాపూర్ డివిజన్, శేరిలింగంపల్లి నియోజకవర్గం తరపున ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ ధైర్యం, ప్రజాసేవ పట్ల అంకితభావం నేటి తరానికి నిరంతరం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల సంక్షేమానికి కృషి చేయడమే నిజమైన నివాళి అని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. ముఖ్యంగా అనాథ మహిళలు, దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం పెన్షన్ పథకాల ద్వారా అందిస్తున్న సహాయం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ కలలుగన్న సంక్షేమ రాజ్య స్థాపన దిశగా ప్రజా ప్రభుత్వం చేస్తున్న కృషికి ఇవి నిదర్శనమని తెలిపారు. ప్రజాసేవ, సామాజిక న్యాయం, సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీలకు అట్రాసిటీ చట్టం ఉన్నప్పుడు, బీసీలకు ఎందుకు ఉండకూడదు?

మోటో : “అందరికీ రక్షణ – బీసీలకు సమాన న్యాయం” రచన : పేరం అలేఖ్య బీసీ మహిళా రాష్ట్ర కన్వీనర్, న్యాయవాది భారత రాజ్యాంగం యొక్క ప్రధాన సూత్రం సమానత్వం. చట్టం ముందు అందరూ సమానమే అని రాజ్యాంగం స్పష్టంగా చెప్తుంది. కానీ ఆచరణలో ఆ సమానత్వం బీసీలకు అందుతుందా అనేది నేడు మన ముందు ఉన్న ప్రధాన ప్రశ్న. ఒక వర్గం వారిపై దాడి జరిగినప్పుడు దానిని అట్రాసిటీగా పరిగణించి ప్రత్యేక చట్టం కింద విచారణ జరుగుతుంది. అది సరైనదే. బాధితులకు రక్షణ ఉండాలి. కానీ అదే తరహా దాడి బీసీ వ్యక్తిపై జరిగినప్పుడు మాత్రం అది సాధారణ కేసుగా మిగిలిపోతుంది. దాడి ఒకటే, బాధ ఒకటే, కానీ న్యాయం మాత్రం వేరు వేరుగా ఉంటుంది. ఇది సమానత్వమా? బీసీలపై దాడులు జరగడం లేదని ఎవరూ చెప్పలేరు. పొలం వివాదంలో బీసీ రైతుపై దాడి, చిన్న వ్యాపారి పై బెదిరింపు, బీసీ మహిళలపై వేధింపులు, కులం పేరుతో అవమానించడం వంటి ఘటనలు సమాజంలో నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అయినా వారికి ప్రత్యేక చట్టపరమైన రక్షణ లేకపోవడం ఒక లోపంగా భావించాలి. ఇక్కడ ఒక విషయం స్పష్టం చేయాలి. మేము ఎవరికీ ఉన్న చట్టాన్ని రద్దు చేయమని కోరడం లేదు. వారికి ఉన్న రక్షణ వారికి ఉండాలి. అది వారి హక్కు. మేము కోరుకుంటున్నది అదే రక్షణ బీసీలకు కూడా వర్తించాలని మాత్రమే. ఒకరికి భోజనం పెట్టి మరొకరికి పెట్టకపోవడం సమానత్వం కాదు. ముఖ్యంగా బీసీ మహిళల పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. వారిపై దాడి జరిగినప్పుడు, కులం పేరుతో అవమానం జరిగినప్పుడు వారికి అండగా నిలిచే ప్రత్యేక చట్టం లేదు. అందుకే బీసీ మహిళలకు ప్రత్యేక రక్షణ అవసరం. కాబట్టి ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్ గా పరిశీలించాలి. మా డిమాండ్లు: 1. బీసీల కోసం ప్రత్యేకంగా బీసీ అట్రాసిటీ నిరోధక చట్టం తీసుకురావాలి. 2. బీసీలపై దాడి జరిగినప్పుడు వెంటనే కేసు నమోదు చేసి, వేగవంతమైన విచారణ జరపాలి. 3. బాధిత బీసీ కుటుంబాలకు న్యాయ సహాయంతో పాటు ఆర్థిక సహాయం అందించాలి. 4. బీసీ మహిళలకు ప్రత్యేక రక్షణ కల్పించాలి. మా పోరాటం గొడవ కోసం కాదు, ద్వేషం కోసం కాదు. సమానత్వం కోసం. చట్టం అందరికీ ఒకేలా ఉండాలి. రక్షణ అందరికీ ఒకేలా ఉండాలి. న్యాయం అందరికీ ఒకేలా ఉండాలి. ‘అందరికీ రక్షణ – బీసీలకు సమాన న్యాయం” పేరం అలేఖ్య బీసీ మహిళా



రాష్ట్ర కన్వీనర్, న్యాయవాది

అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా రాజకీయ పార్టీలు సహకరించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతానికి తోడ్పాటు అందించా
అడిషనల్ కలెక్టర్ సంగీతలి

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్ :19 అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని అడిషనల్ కలెక్టర్ టి.ఎల్. సంగీత కోరారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా చేపడుతున్న చర్యలు, పొడిగించిన గడువులు, తదుపరి కార్యాచరణపై ఆమె వివరించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం గడువులను పొడిగించిన నేపథ్యంలో, అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్దిష్ట గడువులోగా తమ ఎన్యుమరేషన్ ఫారాలను సమర్పించేలా చూడాలని సూచించారు. ఎన్నికల సంఘం పొడిగించిన షెడ్యూల్ ప్రకారం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడకుండా ఉండాలనే లక్ష్యంతో ఏ ఎస్ డి డి ఓటర్లకు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మరో అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల బూత్ లెవెల్ ఏజెంట్లు చురుకుగా పాల్గొని, ఏఎస్డీడీ జాబితాలో ఉన్న ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన వారికి ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించేలా సహకరించాలని కోరారు. ఏఎస్డీడీ కేటగిరీలో గుర్తించిన ఓటర్లకు సంబంధించి ఎన్యుమరేషన్ ఫారాలను నవంబర్ 30వ తేదీ వరకు స్వీకరించి, వాటి పరిశీలన, పరిష్కార ప్రక్రియను డిసెంబర్ 10వ తేదీ నాటికి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 15వ తేదీ వరకు క్లెయిములు, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ కొనసాగుతుందని, డిసెంబర్ 22, 2026న తుది ఓటర్ల జాబితా ప్రచురించనున్నట్లు వివరించారు. ఎక్కడైనా తొలగించబడినట్లయితే, నిర్దేశిత ప్రక్రియ ద్వారా వాటిని తిరిగి తుది ఓటర్ల జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే, ఈఆర్వో వారీగా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియలో చేపడుతున్న చర్యలు, పురోగతి, తదుపరి కార్యాచరణపై పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నట్లు అడిషనల్ కలెక్టర్



పేర్కొన్నారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్వోలు, ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది : 19-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గారు వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు గారి కుమారుడి వివాహ వేడుకతో పాటు నిర్మల్ పట్టణం,లో జరిగిన పలువురు ప్రముఖుల కుటుంబ సభ్యుల వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అల్లోల మురళీధర్ రెడ్డి, అల్లోల గోవర్ధన్ రెడ్డి, పీవీ రమణ రెడ్డి, ధర్మజీ రాజేందర్, మేదారం ప్రదీప్, గంగారెడ్డి, రవి వినయ్ శ్రీధర్ సాయి కృష్ణ, మరియు తదితరులు ఉన్నారు నిర్మల్ జిల్లా ఆత్మ సౌజన్యంతో దిలావర్పూర్ మండలం కల్వ గ్రామంలో నిర్వహించిన ‘పొలం బడి’ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డా.



రాహుల్ విశ్వకర్మ, ఉద్యాన అధికారి మౌనిక, హెచ్ఈఓ రైతులతో కలిసి పసుపు తోటలను పరిశీలించారు. పంటలో దుంప కుళ్ళు, దుంప ఈగ నివారణకు ఎకరానికి 2-3 కిలోల కార్బోఫ్యూరాన్ 3+, లీటరు నీటికి 2 మి.లీ. ఫిప్రోనిల్; ఆకుమచ్చ తెగులుకు 0.4 గ్రాముల నేటివో, పోషక లోపాలకు 5 గ్రాముల 19:19:19 పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం రైతులకు నీమ్ ఆయిల్ పంపిణీ చేశారు.

అయ్యప్ప పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్.



మహాను న్యూస్ నవంబర్ 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్లోని ఉషోదయ కాలనీ అదేవిధంగా సుభాష్ నగర్ లో ఈరోజు నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ఆ అయ్యప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో పడిపూజ నిర్వాహకులు సురేందర్ రెడ్డి మరియు ఏసుబాబు స్థానిక కాలనీవాసులు నాయకులు బుచ్చిరెడ్డి వెంకన్న తో పాటు అయ్యప్ప సేవా సమితి సభ్యులు స్వాములు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ 109 వ జయంతి సందర్భంగా ఘనమైన నివాళులర్పించిన శ్రీ కొలను హనుమంత రెడ్డి.



మహాను న్యూస్ నవంబర్ 19 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. ఈరోజు నవంబర్ 19న మాజీ భారత ప్రధాన మంత్రి భారత దేశ తొలి మహిళ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారి ఒక వంద 9వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి ఈ కార్యక్రమంలో డిసిసి కమిటీ సభ్యులు అధ్యక్షులు మహిళా నాయకురాలు పాల్గొని దేశానికి ఇందిరా గాంధీ అందించిన సేవలకు ఆమె ధైర్య సాహసాలకు మరియు దేశాభివృద్ధికి చేసిన కృషిని స్మరించుకున్నారు.

సంగారెడ్డిలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు
మెదక్ ఎంపీగా జిల్లా అభివృద్ధికి ఆమె చేసిన సేవలను స్మరించుకున్న నేతలులి

మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్: 19 భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను సంగారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని ఐబీ చౌరస్తాలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దేశ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి ఆమె చేసిన కృషిని స్మరించుకున్నారు. ముఖ్యంగా మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికైన ఇందిరా గాంధీ జిల్లా అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తుచేశారు. మెదక్ జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు ఆమె వేసిన పునాదులు మరువలేనివని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలు నేటి తరాలకు ఆదర్శప్రాయమని, ఆమె చూపిన మార్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, మున్సిపల్ చైర్పర్సన్ కూన వనితా సంతోష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్, కౌన్సిలర్లు శ్రీకాంత్, మహేష్ ముదిరాజ్, రమేష్, వంశీ, నాయకులు భూమేష్, అడ్డు తదితరులు పాల్గొన్నారు.



భూముల రిసర్వేను పరిశీలించిన డిప్యూటీ కలెక్టర్...



(మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేది:19-11-2026. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని బాకోట్ గ్రామంలో భూములరీ సర్వే కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట మాధవరావు గురువారం పర్యటించారు. అలాగే సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. అనంతరం కుబీర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, పనులను వేగవంతం చేయాలని అధికారులను సూచించారు.

మహాన్ న్యూస్

అభివృద్ధి కార్యక్రమాలకు రిబ్బన కటింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి గారు

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక పెద్ద శంకరంపేట్ ప్రతినిధి తెలంగాణ స్టేట్ ఈ సందర్భంగా శంకరంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. అనంతరం అరెపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రహరీ గోడను ప్రారంభించారు. అనంతరం ఉత్తలూరు గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, సంఘటితంగా ముందుకు సాగేందుకు ఇలాంటి భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో విద్యా సదుపాయాల మెరుగుదలతో పాటు మహిళల ఆర్థిక సాధికారతకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి గ్రామాల్లో అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సర్పంచ మాజీ సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

సీఎం సభకు కాంగ్రెస్ శ్రేణుల భారీ తరలింపు

చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అక్బర్‌పేట-భూంపల్లి మండలం నుంచి నాయకులు, కార్యకర్తల రాక

మహాన్ న్యూస్, దుబ్బాక, నవంబర్ 19: సిద్దిపేటలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పాల్గొన్న బహిరంగ సభకు అక్బర్‌పేట-భూంపల్లి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాతూరి వెంకటస్వామి గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ శ్రేణులు సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ.. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని సిద్దిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించడం, రెండో విడత ఇందిరమ్మ చీరల పంపిణీకి శ్రీకారం చుట్టడం హర్షణీయమన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కూతురు కుమారస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలేటి సుమలత, నగరం లక్ష్మి నరసవ్వ, ఆత్మ కమిటీ డైరెక్టర్ గాజుల రమేష్, జిల్లా కార్యదర్శి ఎల్లన్నగారి సురేందర్



రెడ్డి, మండల ఉపాధ్యక్షురాలు తిప్పనబోయిన పునవ్వ స్వామి, చిట్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు రెడ్డి బాల్ నర్సు, తీగల స్వామి గౌడ్, రాజమల్లు, బండి స్వామి గౌడ్, కూతురు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

మా చేనేత ముద్దుబిడ్డ పప్పు దుర్గా రమేష్ గారి జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ మీ కర్నాటి

ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న మా చేనేత ముద్దుబిడ్డ పప్పు దుర్గా రమేష్ గారి పుట్టినరోజు సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శుభాభివందనాలు తెలుపుతూ మీరు ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షులుగా ప్రస్తుతం కొనసాగుతున్న సందర్భంగా అభినందనలు తెలుపుతూ యువ నాయకుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన మా యువ నాయకుడు బిసి బిడ్డ నేత బిడ్డ చేనేత బిడ్డ మీరు చిన్న వయసులో యుక్త వయసులో అఖిలభారత పద్మశాలీల చేనేత సమాఖ్య కోర్ కమిటీ అధ్యక్షుడిగా మీరు మా పద్మశాలి సమాజానికి మా నేత సమాజానికి మా చేనేత సమాజానికి చేయూతనిచ్చి అందరినీ ఆదుకొని నేసిన నేతకు గిట్టుబాటు ధర కల్పించి ఇల్లు లేని నిరుపేద చేనేత ముద్దుబిడ్డలకు నేత ముద్దు బిడ్డలకు చేయూతనిస్తూ వారికి నూతన ఇండ్లు మంజూరు చేయించి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలని నేను డిమాండ్ చేస్తున్నాను నేను కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యుడిని మరియు మా మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీకి జేఏసీ గౌరవ అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్న నా మండల అఖిలపక్ష పార్టీ నాయకులకు మరొక్కసారి అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ రమేష్ గారు నిన్ను మన నేత నాయకులు చేనేత నాయకులు పద్మశాలి నాయకులు యావత్తు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి మన సమాజం తరఫున నిన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది కాబట్టి మీరు మా నేత కార్మికుల కోసం చేనేత కార్మికుల కోసం మరింత కృషి చేస్తూ మన చేనేత కళాకారుల నేత కళాకారుల కళ్ళలో దీపావళి వెలుగులు నింపి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదించి ఇల్లు లేని నేత కార్మికులకు నూతన పక్కా గృహాలు నిర్మించి ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుండి అటు కేంద్ర ప్రభుత్వం నుండి మీరు ఒత్తిడి తెచ్చి మన సమాజాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు అభివృద్ధి ప్రధాత విశ్వనగర విజేత చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళ్లి మన వారికి కావలసిన మౌలిక వసతులు మరియు నేసిన నేతకు గిట్టుబాటు ధర కల్పించి మన వారిని ఆదుకోవాలని కోరుకుంటూ ఈరోజు మీరు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే మీ అన్న కర్నాటి మనోహర్ మహేశ్వరం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ



అధ్యక్షుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి మనోహర్ మహేశ్వరం

మద్దిపట్ల సూరి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

మద్దిపట్ల సూరి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము, 7 జూలై 1916 రోజున మరణము 19 నవంబర్ 1995 రోజున రచయిత అనువాదకుడు సాహితీవేత్త 1993లో సాహిత్య అకాడమీ అనువాద బహుమతితో వీరిని సత్కరించింది జననము సూరి శాస్త్రి, 7 జులై 1916 రోజున అమృతలూరు లో జన్మించినాడు మరణము 19 నవంబర్ 1995 రోజున నివాస ప్రాంతము అమృతలూరు ఇతర పేర్లు మద్దిపట్ల సూర్య శాస్త్రి వృత్తి రచయిత ప్రసిద్ధి ప్రముఖ అనువాదకుడు సాహితీవేత్త రచయిత జీవిత సంగ్రహం అనువాద కోవిదాగ్రహిణిగా ప్రసిద్ధులైనారు మద్దిపట్ల సూరి తెనాలి సమీపంలో సంస్కృతాంధ్ర నిలయంలో ఆయ పట్టువైన అమృతలూరులో, 7 జులై 1920 నాడు జన్మించినాడు అనేక సుప్రసిద్ధ నవలలు బెంగాలి హిందీ భాషల నుండి తెలుగులోకి స్వతంత్ర నవలలు అనిపించేంత సహజంగా అనువాదములు చేసి అనువాదా కోవితాగ్రహి అని పేరు పొందినాడు దేశీ కవితా మండలి ఆధ్వర్యంలో ప్రచురించిన శరత్ చంద్ర చటర్జీ నవలలు వాసుదేవు పరిణీత అనువాదలకు బొందలపాటి రామకృష్ణ గారికి దోహదం చేశాడు చివరి దశలో ఉద్యోగం లేక ధనాభావం వల్ల కొంతమంది ప్రసిద్ధులకు కొన్ని ప్రసిద్ధ రచనలు రాసిపెట్టినాడు మాధవ పెద్ది గోకలే సూరి గారిని చిత్ర రంగంలో ప్రవేశపెట్టారు 1958లో ప్రముఖ నటుడు ఎం ప్రభాకర్ రెడ్డి సూరి మిత్రులైన తర్వాత అనేక చిత్రాలలో పని చేసేవారు ప్రభాకర్ రెడ్డి సూరి గారికి అనేక సందర్భాలలో ఆర్థిక సహాయం చేసినాడు ఇటీవల సురేష్ బస్సు భారత కథ కల్పన షాంపూడు విభూతి భూషణ్ బంధు ఉపాధ్యాయ చారిత్రాత్మక రచన పదేపంచాలి నవలలకు ఆయన చేసిన అనువాదాలు పునర్నిర్మిస్తున్నారు విశ్వ వాణి కోసం నిమ్మ వర్ధాల సముద్రణకు కుల రహిత్యాన్నిప్రభుదించి జీవన లీల గ్రంధాన్ని 1959లో రాసినాడు నవంబర్ 1995 తేదీన సూరి గారు మరణించినాడు ఈరోజు సూరి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీ ఐఎఫ్ఎస్సి కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో

కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

సీఎం రేవంత్ రెడ్డి సభకు భారీగా తరలివెళ్లిన సంగారెడ్డి కాంగ్రెస్ శ్రేణులు

నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల నుంచి ప్రత్యేక బస్సుల్లో తరలింపు

సంగారెడ్డి ఐబీ వద్దకు చేరుకుని ర్యాలీగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలులి



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్ :19 సిద్దిపేటలో గురువారం జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి ప్రత్యేక బస్సుల్లో కాంగ్రెస్ శ్రేణులు సభకు బయలుదేరారు. నియోజకవర్గవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు ముందుగా సంగారెడ్డి పట్టణంలోని ఐబీ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో ర్యాలీగా సిద్దిపేటకు బయలుదేరి వెళ్లారు. దీంతో ఐబీ ప్రాంతంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సందడి నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల నుంచి కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా తరలివెళ్లాయి. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనితా సంతోష్, కాంగ్రెస్ నాయకులు జార్జ్, కిరణ్ గౌడ్, కూన సంతోష్, మహేష్ ముదిరాజ్, శ్రీకాంత్ గౌడ్, అంకని ప్రవీణ్, సందీప్ రెడ్డి, వంశీ, రవి నాయక్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి పార్లమెంట్ ముట్టడిని విజయవంతం చేయాలి....



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్: 19 కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోర్లను రద్దు చేయాలని డిసెంబర్ 1 నుండి 3 వరకు చలో ఢిల్లీ పార్లమెంటు కార్యక్రమం జయప్రదం చేయాలని సిర్గాపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులతో కరపత్రం విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా సీఐటీయూ నారాయణఖేడ్ ఏరియా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనాలు పెంచాలని, ఈస్ఐ -ఫియఫ్ కల్పించాలని రిటర్మెంట్ పెన్షన్ ఇవ్వాలని కార్మికుల ను వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ డిమాండ్ చేస్తుంది డిసెంబర్ 1 నుంచి 3 వరకు జరిగే పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు సాయిలు కిష్టయ్య రాములు స్వరూప సునీత పాల్గొన్నారు.

22 నవంబర్ ఆదివారం రోజున పోలియో చుక్కల కార్యక్రమం.



మహాను న్యూస్ నవంబర్ 19 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర. గాజులరామారం:... లెనిన్ నగర్ గణేష్ మండపంలో పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించబడుతున్నది కావున ఈ ఆదివారం రోజున అందరూ మీ పిల్లలకు పోలియో చుక్కలు వేయించ గలరని కోరుతున్న లెనిన్ నగర్ అధ్యక్ష కార్యవర్గం, పింగళి రాజారెడ్డి, సాయిలు మరియు కమిటీ వారు.

కల్వలో 'పాలం బడి'.. పసుపు క్షేత్రాల పరిశీలన.

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది : 19-11-2026 నిర్మల్ జిల్లా నల్లోల్ల లక్ష్మణ్. నిర్మల్ జిల్లా ఆత్మ సౌజన్యంతో దిలావర్పూర్ మండలం కల్వ గ్రామంలో నిర్వహించిన 'పొలం బడి' కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డా. రాహుల్ విశ్వకర్మ, ఉద్యాన అధికారి మౌనిక, హెచ్ఈఓ రైతులతో కలిసి పసుపు తోటలను పరిశీలించారు. పంటలో దుంప కుళ్ళు, దుంప ఈగ నివారణకు ఎకరానికి 2-3 కిలోల కార్బోఫ్యూరాన్ 3+, లీటరు నీటికి 2 మి.లీ. ఫిప్రోనిల్; ఆకుమచ్చ తెగులుకు 0.4 గ్రాముల నేటివో, పోషక లోపాలకు 5 గ్రాముల 19:19:19 పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం రైతులకు నీమ్ ఆయిల్ పంపిణీ చేశారు.

మహాన్ న్యూస్

అజిత్ గోప్చాడె గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్

డాక్టర్ అజిత్ మాధవరావు గోప్చాడె మహారాష్ట్రకు చెందిన భారతీయ రాజకీయ నాయకుడు మరియు కార్యకర్త అయిన 20 24 నుండి మహారాష్ట్ర రాష్ట్రం నుండి రాజ్యసభ పార్లమెంటు సభ్యునిగా పనిచేస్తున్నాడు ఈయన భారతీయ జనతా పార్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు అజిత్ గూప్చాడే ప్రస్తుత పదవిలో ఉన్నవారు వ్యక్తిగత వివరాలు 19 నవంబర్ 1970 రోజున వయస్సు 56 సంవత్సరంలో నాందేడ్ నాందేడ్ జిల్లా మహారాష్ట్ర రాష్ట్రం భారతదేశంలో పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి చేతన గోప్చాడె వివాహం 1999 సంతానం ఒక కొడుకు ఒక కూతురు తల్లితండ్రులు మాధవరావు గోప్చాడే తండ్రి విద్య ఎంబిబిఎస్ ఎండి పీడియాట్రిక్స్ ఆల్మోమీటర్ స్వామి రామానంద తీర్థ గ్రామీణ వైద్య కళాశాల ప్రభుత్వ వైద్య కళాశాల ఔరంగాబాద్ వృత్తి వైద్యుడు రాజకీయవేత్త ప్రారంభ కెరీర్ 1992లో గోప్చాడే తన ఎంబీబీఎస్ చదువును పూర్తి చేసి 300కు మందికి పైగా హిందుత్వ యువ కార్యకర్తల బృందంతో కలిసి కార్ సేవా లేదా శ్రీరాముని సేవ చేయడానికి అయోధ్యకు వెళ్ళాడు 992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదు యొక్క మూడు గోపురాలలో ఒకదానిపై ఆనందంగా నిలబడి ఉన్న యువకుల బృందం యొక్క విస్తృతంగా పంచుకోబడిన చిత్రంలో తాను ఉన్నానని అతను అంగీకరించినాడు రాజకీయ జీవితం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎండి పూర్తి చేసిన తర్వాత అతను బిజెపిలో చేరి పార్టీ వైద్యుల సెల్ కన్వీనర్ గా పనిచేసినాడు ఆ తర్వాత అతను రాష్ట్రంలో పార్టీ ఉపాధ్యక్షుడిగా పదవి పొందినాడు అతని నిర్వహణ సామర్థ్యం మరియు కోవిడ్ 19 సమయంలో వైద్యం శిబిరాలను ఏర్పాటు చేయడంతో అతని చురుకైన ప్రమేయం కారణంగా అమ్మే 2022లో మహారాష్ట్ర శాసనసభ మండలి ఎన్నికలలో పోటీ చేయాలని బిజెపి అతనికి సూచించింది కానీ చివరి నిమిషములు అతని పేరును తొలగించినారు రాజ్యసభ సభ్యుడు 20 24 ప్రస్తుతం 20 24 లో ఆయన తన సహచరుడైన మేధా కులకర్ణి మరియు అశోక్ శవాన్లతో పాటు మహారాష్ట్ర నుండి రాజ్యసభకు బిజెపి ద్వారా నామినేట్ చేయబడ్డాడు ఈరోజు అజిత్ గూప్చాడే గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారతదేశ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మరియు 1996



న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరి వాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

ఏక్ నాథ్ రనాడే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఏక్నాథ్ రనాడే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు పూర్తి పేరు జననము 19 నవంబర్ 1914 రోజున మరణము 22 ఆగస్టు 1982 రోజున ఒక భారతీయ సామాజిక కార్యకర్త ఆయన పాఠశాలలో ఉండగానే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ంలో చేరి 1956 నుండి 1962 వరకు ప్రధాన కార్యదర్శిగా పనిచేసినాడు పుట్టింది 19 నవంబర్ 1914 రోజున టీం ట ల సెంట్రల్ ప్రావెన్సెస్ మరియు బీర్ ఆర్ బ్రిటిష్ ఇండియా భారతదేశం మరణము 22 ఆగస్టు 1982 వయస్సు 67 సంవత్సరంలో మరణ స్థలం మద్రాస్ తమిళనాడు భారతదేశం విద్య డాక్టర్ హరి సింగ్ గౌరు విశ్వవిద్యాలయం ప్రసిద్ధి చెందింది భారతీయ సామాజిక మరియు ఆధ్యాత్మిక సంస్కర్త రానాడే స్వామి వివేకానంద బోధనలచే ఎంతగానో ప్రభావితుడై ఆయన రచనలతో ఒక పుస్తకాన్ని సంకలనం చేసినాడు తమిళనాడులోని కన్యాకుమారిలో ఉన్న వివేకానంద రాత్ మెమోరియల్ మరియు వివేకానంద కేంద్ర నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించిన ప్రారంభ జీవితం మరియు విద్య రానాడే 19 నవంబర్ 1914 రోజున ఒకప్పటి బ్రిటిష్ భారత రాష్ట్రమైన మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలో ఉన్న టిమిటాలాలో జన్మించినాడు 1920లో అతని కుటుంబం నాగ్పూర్ తరలి వెళ్ళింది మరియు అతను ప్రధాన విస్పూర పాఠశాలలో తన ప్రాథమిక విద్యను పూర్తి చేసినాడు 1932లో అతను నాగపూర్ లోని న్యూ ఇంగ్లీష్ హై స్కూల్లో తన విద్యను పూర్తి చేశాడు అనంతరం అతను తత్వశాస్త్రంలో ఆ నర్స్ తో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీని ఆ తర్వాత 1945లో జబల్పూర్ లోని సాగర్ విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ లాస్ డిగ్రీని పొందినాడు రాష్ట్రీయ స్వయంసేవ సంగులో పాత్ర రానాడే హిందూ జాతి అవార్డ సచ్చంద సంస్థ అయిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ ఆర్ఎస్ఎస్ లో కార్యకర్తగా సిద్ధాంతకర్తగా మరియు నాయకుడిగా కీలకపాత్రలు పోషించినాడు తన పాఠశాల రోజుల్లో రానాడే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ వ్యవస్థాపక నాయకుడైన కేబి హేగ్డే వారి చేత ఇంతగానో ప్రభావితమయ్యాడు రానాడే 1926లో స్వయంసేవగ్ స్వచ్ఛంద కార్యకర్త ఆ సంస్థలో చేరినాడు నాగపూర్ ఆర్ఎస్ఎస్ కోసం పనిచేసిన తరువాత 1938 లో మధ్యప్రదేశ్లోని మహాకాళేశ్వరం రానాడే ప్రాంత ప్రచారకగా ప్రాంతీయ నిర్వాహకుడిగా నియమితులయ్యాడు మహాత్మా గాంధీ హత్య మరియు ప్రధానంతరం ఆర్ఎస్ఎస్ పై నిషేధం విధించిన తర్వాత రానాడే సంస్థ గత ప్రయత్నాలకు నాయకత్వం వహించడానికి అజ్ఞాతంలోకి వెళ్లాడు దీనితో ఆయనకు అండర్ గ్రౌండ్ సర్జంగ్ అని మారుపేరు వచ్చింది అదే సమయంలో నిషేధాన్ని ఎత్తివేయడానికి ఎమ్మెస్ గోల్వాల్కర్ నాయకత్వంలో ఆర్ఎస్ఎస్ సత్యాగ్రహాన్ని ప్రారంభించింది గోల్వాల్కర్ అరెస్టు తర్వాత రానాడే సత్యగ్రహానికి నాయకత్వం వహించి దేశ హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్తో రహస్య చర్చలో పాల్గొన్నాడు ఆర్ఎస్ఎస్ నిషేధాన్ని ఎత్తివేయడానికి ఆర్ఎస్ఎస్ను ఒక లిఖిత రాజ్యాంగంతో వ్యవస్థీకరించాలని పటేల్ షర్టుగా పెట్టినాడు రానాడే తన తోటి ఆర్ఎస్ఎస్ సభ్యుడైన ప్రభాకర్ బల్వంత్ దాని మరియు మధుకర్ దత్తాత్రేయ దేవరసులతో కలిసి ఒక రాజ్యాంగాన్ని రూపొందించినాడు కానీ అది ప్రభుత్వం అంచనాలకు అనుగుణంగా లేదు ఫలితంగా భారత రాజ్యాంగం మరి జెండా పట్ల విధేయత హింసను వీడనాడటం తల్లితండ్రుల అనుమతితో మాత్రమే మైనారును ఉద్యమంలోకి చేర్చుకోవడం మరియు సర్సంగచాలక్ ఎన్నికకు విధానాలను నిర్దేశించడం వంటి నిబంధనలను చేర్చడానికి దానిని తిరిగి రూపొందించారు ప్రభుత్వం 1949 జూన్ లో తిరిగి రూపొందించిన రాజ్యాంగాన్ని ఆమోదించింది ఆర్ఎస్ఎస్ పై విధించిన నిషేధాన్ని 11 జులై 1949లో ఎత్తివేసినారు 1950లో ఆయన బెంగాల్ ఒడిశా మరియు అస్సాంలో కలిగి ఉన్న పూర్వాంచల్ క్షేత్రానికి క్షేత్ర ప్రచారక పనిచేసినాడు కలకత్తాలో భారత దేశ విభజన తర్వాత పాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులకు సహాయం చేయడానికి ఆయన వస్తుహార సహాయ సమితిని అక్షరాల నియాషులకు సహాయం చేసే కమిటీ స్థాపించినాడు 1953లో రానాడే అఖిలభారత ప్రచార ప్రముఖ అఖిలభారత ప్రచార అధిపతి అయ్యాడు 1856 నుండి 962 వరకు రానాడే ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశాడు ఈ కాలంలో అనుబంధ సంస్థలతో సమన్వయంతో మరింత క్రియాశీలక వైఖరిని అనుసరించడం కంటే ఆర్ఎస్ఎస్ ను వ్యక్తిత్వ నిర్మాణంపై తిరిగి దృష్టి పెట్టేలా చేయడానికి ఆయన ప్రయత్నించినాడు 1962లో ఆయన ఆర్ఎస్ఎస్ అఖిలభారత బౌద్ధిక్ ప్రముఖ ఎన్నికయ్యారు 1962 నుండి 97 టు కాలంలో వివేకానంద రాత్ మెమోరియల్ నిర్మాణానికి రానాడే ఆర్గనైజింగ్ సెక్రటరీగా పని చేసినాడు 1972లో రానాడే పరి త్యాగం మరియు సేవ సూత్రాలపై ఆధారపడిన హిందూ ఆధ్యాత్మిక సంస్థగా కన్యాకుమారి కేంద్రంగా వివేకానంద కేంద్రాన్ని స్థాపించినాడు ఈ కేంద్రం ఒక లౌకిక సేవా సంస్థ దీనికి గురువు లేరు మరియు గురు సంస్కృతి ప్రచారం కూడా లేదు అయినప్పటికీ ఇది వివేకానందుని బోధనలచే ప్రభావితమైంది దీనికి భారత దేశంలోని వివిధ ప్రాంతాలలో 206 శాఖలు ఉన్నాయి ఆయన కేంద్రానికి అవతారత్వం ఎఅవతారం అనే హోదాను గాని కేంద్రంలో పూజనీయమైన హోదాకు పురుష ప్రోత్సహించలేదు కానీ ఓంకారాన్ని దాని మార్గదర్శక సూత్రంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహించినాడు ఓంకారాన్ని గురువుగా స్వీకరించడం ద్వారా



భారతదేశంలోని గురువులందరూ గౌరవించబడతారని ఆయన విశ్వాసం రానాడే వివేకానంద కేంద్రానికి ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన తరువాత 1978లో అధ్యక్షుడు అయ్యాడు మరణం మరియు వారసత్వం రానాడే 22 ఆగస్టు 1982లో మద్రాసులో గుండెపోటుతో మరణించిన మరుసటి రోజు కన్యాకుమారిలోని వివేకానంద పురంలో ఆయన కొంతక్రియలు జరిపినారు ఆయన మరణ అనంతరం ఆర్గనైజర్ పత్రిక ఆయనను కర్మయోగి అనే బిరుదుతో సత్కరించింది అంటే కర్మయోగాలు నిపుణుడు మరియు అంకితభావంతో అనుసరించేవాడు అదే సంవత్సరం వివేకానంద కేంద్రం రానాడే జీవితం మరియు వారసత్వాన్ని వివరిస్తూ ఒక జీవితం ఒక లక్ష్యం అనే పేరుతో ఒక డాక్యుమెంటరీ నిర్మించినాడు ఈరోజు ఏక్ నాథ్ రానాడే గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వర ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ

కల్వలో 'పొలం బడి'.. పసుపు క్షేత్రాల పరిశీలన.

మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది : 19-11-2026 నిర్మల్ జిల్లా నల్లోల్ల లక్ష్మణ్. నిర్మల్ జిల్లా ఆత్మ సౌజన్యంతో దిలావర్పూర్ మండలం కల్వ గ్రామంలో నిర్వహించిన 'పొలం బడి' కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డా. రాహుల్ విశ్వకర్మ, ఉద్యాన అధికారి మౌనిక, హెచ్ఈఓ రైతులతో కలిసి పసుపు తోటలను పరిశీలించారు. పంటలో దుంప కుళ్ళు, దుంప ఈగ నివారణకు ఎకరానికి 2-3 కిలోల కార్బోఫ్యూరాన్ 3+, లీటరు నీటికి 2 మి.లీ. ఫిప్రోనిల్; ఆకుమచ్చ తెగులుకు 0.4 గ్రాముల నేటివో, పోషక లోపాలకు 5 గ్రాముల 19:19:19 పిచికారీ చేయాలని సూచించారు. అనంతరం రైతులకు నీమ్ ఆయిల్ పంపిణీ చేశారు.





భూగర్భ జలాలు పెంచడానికి అధికారుల ప్రత్యేక దృష్టి...



(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ. 19. 11. 2026. నిర్మల్ జిల్లా కుబేర్ మండలంలో పాంపాండ్ (నీటి కుంట) నిర్మాణ పనులు చురుగ్గా పక్షందీగా కొనసాగుతున్నాయి. కుబీర్ మండలానికి మొత్తం 295 పాంపాండ్స్ మంజూరు కాగా, ఇప్పటివరకు దాదాపు 65 నిర్మాణ దశలో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఎల్ నినో ప్రభావంతో భూగర్భ జలాలు అడుగంటకుండా నీటి నిలువలు పెంచాలనే లక్ష్యంతో పనులు చేపట్టారు. జిల్లాలో పాంపాండ్స్ నిర్మాణంలో జిల్లాలోనే కుబీర్ మండలం రెండో స్థానంలో ఉన్నట్లు, 1800 మంది ఉపాధి కూలీలు పనులకు హాజరవుతున్నారని అధికారులు వెల్లడించారు.

కుబీర్ లో కొత్తగా మంజూరైన పెన్షన్ ప్రొసీడింగ్ కాపీల అందజేత...



(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక కుబీర్ మండల ప్రతినిధి). తేదీ: 19 .11. 2026. నిర్మల్ జిల్లా కుబీర్ మేజర్ గ్రామపంచాయ కార్యాలయంలో గురువారం నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను గ్రామ సర్పంచ్ కందూర్. సాయినాథ్ పంపిణీ చేశారు. పెన్షన్లు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలాగా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర్, వార్డు సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఆలస్యం వద్దు...

జిల్లా కలెక్టర్.



(మహన్ న్యూస్ తెలుగు దినపత్రిక ప్రతినిధి). తేదీ: 19. 11. 2026. ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని అర్హులందరికీ అందేలా పకడ్బందీగా అమలు చేయాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. వీ. బీ. జీ. రామ్ జీ పథకం కింద సంవత్సరానికి 125 రోజులు ఉపాధి హామీపనులు కల్పించాలని, నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్-2026 గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు డైలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం.---

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ.

మహా న్ న్యూస్ నవంబర్ 19 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.

కుత్బుల్లాపూర్;.... వేదిక సమాచారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కార్యక్రమం మాణిక్య నగర్ కమ్యూనిటీ హాల్ తేదీ20--11---శ26 రోజున సమయం ఉదయం 10 గంటలకు.... ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులు కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి, 131 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శ్రీ కెఎం గౌరీష్.,.. మీరు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జీడిమెట్ల సర్కిల్ కు సంబంధించిన అర్హులు, లబ్ధిదారులు తప్పనిసరిగా పాల్గొని విజయవంతం చేయాలి అని పేపర్ ప్రకటన ద్వారా తెలుపుతూ నియోజకవర్గంలోని వివిధ బస్తి వాసులకు స్వాగతించారు, స్వాగతించారు.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551

మహాన్ న్యూస్

మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ గారి జయంతి సందర్భంగా అభినందనలు మరియు ఘన నివాళులర్పిస్తూ కర్నాటి మనోహర్

మాజీ ప్రధానమంత్రి వర్యులు భారతదేశపు మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి పూర్తి పేరు ఇందిరా ప్రియదర్శిని గాంధీ 19 నవంబర్ 1917 రోజున జన్మించినారు మరణము 31 అక్టోబర్ 1984 రోజున భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళ ప్రధానమంత్రి హామీ 1966 నుండి 1977 వరకు వరుసగా 3 పర్యాయాలు మరియు 1980లో నాలుగవ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసింది ఆమె భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె జవహర్లాల్ నెహ్రూ కి మొదటిసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి కి కార్యదర్శిగా జీతం లేకుండా పనిచేసింది 1964 సంవత్సరంలో తండ్రి మరణం తరువాత రాజ్యసభకు ఎన్నికయింది లాల్ బహుదూర్ శాస్త్రి మంత్రిమండలిలో ప్రసార శాఖ మంత్రిగా పనిచేసింది భారత ప్రధానమంత్రి పదవీకాలం 14 జనవరి 1980 నుండి 31 అక్టోబర్ 1984 వరకు పదవీకాలం 24 జనవరి 1966 నుండి 24 మార్చ్ 1977 వరకు కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి పదవి కాలం 9 మార్చ్ 1984 నుండి 31 అక్టోబర్ 1984 వరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పదవి కాలం 26 జూన్ 1970 నుండి 29 ఏప్రిల్ 1971 వరకు కాంగ్రెస్ అధ్యక్షురాలు పదవీకాలం 1959 నుండి 1978 మరియు 1984 వ్యక్తిగత వివరాలు 19 నవంబర్ 1917 రోజున అలహాబాద్ సమైక్య ఆస్థానములు బ్రిటిష్ ఇండియా భారత దేశంలో జన్మించినారు మరణము 31 అక్టోబర్ 1984 రోజున వయస్సు 66 సంవత్సరములు మరణ స్థలము న్యూఢిల్లీ భారతదేశం జాతీయత భారతీయురాలు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి ఫిరోజ్ గాంధీ బంధువులు నెహ్రూ గాంధీ కుటుంబం సంతానం రాజీవ్ గాంధీ సంజయ్ గాంధీ మతం హిందూ మతం ఆది హిందూ మోతిలాల్ నెహ్రూ పేరు మోసిన న్యాయవాది సంపదలకు నిలవైన ఆ ఇంటికి మూతిలాల్ ఇంగ్లీష్ స్నేహితులు బ్రిడ్జిస్ వారు స్వదేశీ స్నేహితులు వస్తూపోతూ ఉండేవారు అతని కుమారుడు జవహర్లాల్ నెహ్రూ కోడలు కమలా బాయి నెహ్రూ కమల నెహ్రూ సంప్రదాయక కాశ్మీరీ బ్రాహ్మణ కుటుంబం నుండి రావడం వల్ల అత్తవారింటికి అలవాటు పడడానికి మొదట్లో కొంచెం ఇబ్బంది పడింది మోతిలాల్ కుటుంబంలోని వారు నవీన సాంప్రదాయానికి అలవాటు పడినవారు ఇందిరా ప్రియదర్శిని 19 నవంబర్ 1917 రోజున జవహర్లాల్ నెహ్రూ కమలానిహరులకు ఏకైక సంతానంగా అలహాబాద్ లోని ఆనంద్ భవన్లో జన్మించింది ఆమె మోతిలాల్ నెహ్రూ మనవరాలు మోతీలాల్ కు మనవరాలు అంటే చాలా ఇష్టము అప్పటికే ఆయన నేషనల్ కాన్ఫరెన్స్ సభ్యులుగా ఉన్నాడు అయినా తన వృత్తిని వదలలేదు పంజాబ్లోని వైశాకి పండుగ జరుగుతున్న తరుణంలో బ్రిటిష్ వారు జలియన్వాలాబాగ్లో జరిపిన మారణకాండలో కొన్ని వేల మంది అయ్యారు ఈ సంఘటన మూతిలాల్ హృదయాన్ని కదిలించివేసింది వెంటనే తన వృత్తిని వదిలిపెట్టినాడు తన వద్ద ఉన్న ఖరీదైన విదేశీ వస్తువులన్నిటిని తగులు పెట్టాడు ఖద్దరు దుస్తులను మాత్రమే ధరించడం మొదలుపెట్టాడు తన కుమార్తెకు కాన్వెంట్ స్కూల్ మాన్పించినాడు ఇలాంటి తరుణంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ వారి ఇంటికి వచ్చాడు నెహ్రూ తో చాలాసేపు మాట్లాడినాడు ఇందిరకు వారు మాట్లాడుకున్నది ఏమిటో అర్థం కాకపోయినా ఇంటిలో జరిగే పరిమార్పులకు ఒక చిన్న ప్రేక్షకురాలిగా ఉంది ఆమె మొదలు వారి ఇల్లు స్వాతంత్ర పోరాటంలో పాల్గొనే వీరులకు తమ కార్యక్రమాలను రూపొందించుకునే కేంద్రంగా మారింది ఆమె తల్లి తండ్రి ఇద్దరు స్వాతంత్రం కోసం కథనరంగంలోకి దూకినారు చిన్నారి ఇందిర సైతం తన విదేశీ బొమ్మలను వదిలివేసింది ఇప్పటిదాకా భోగభాగ్యాలకు అలవాటు నెహ్రూలు కష్టాలను కోరి ఆహ్వానించిన ఆ కష్టాలను ధైర్యంగా ఎదురీది స్వతంత్ర భారత చరిత్రలో వారికి ఒక స్థానాన్ని సంపాదించుకున్నారు వారి వంశానికి ఎనలేని కీర్తిని సంపాదించుకున్నారు బాల్యం ఇందిరా తొలి పేరు ప్రియదర్శిని ఏందిరా తండ్రి జవహర్లాల్ నెహ్రూ రాజకీయాలలో భారీ తీరని వ్యక్తి ఉంది ప్రతి ఒక్కరూ వారి పాలనకు వ్యతిరేకిస్తున్నారు వారిలో సమైక్యతను తీసుకు రావలసిన అవసరం ఏర్పడింది జాతీయ భావాన్ని పెంపొందాల్సిన అవసరం వచ్చింది దీనికి శరీరంలోని ప్రతి అవయంలోనూ దేశభక్తి నిండిన నాయకులు కావాలి బాలగంగాధర్ తిలక్ గోపాలకృష్ణ గోకలే సరోజినీ నాయుడు జవహర్లాల్ నెహ్రూ మహాత్మా గాంధీ వంటి నాయకులు ఈ పనికి పూనుకున్నారు జవహర్లాల్ నెహ్రూ కమల నెహ్రూ స్వాతంత్ర పోరాట సమయంలో కారాగారానికి వెళ్ళవలసి వచ్చింది అటువంటి సమయంలో చిన్నారి ఇందిరకు ఆమె తాతగారైన మూతి లాల్ నెహ్రూ తోడుగా ఉండేవాడు మోతిలాల్ కూడా కారాగారానికి వెళ్ళవలసి వచ్చినప్పుడు ఆమెకు తోడు ఎవరూ లేక ఒంటరితనాన్ని అనుభవించేది ఒక చిన్నారి తన ఎదురుగా జరిగే సంఘటనను బట్టి తన వ్యక్తిత్వాన్ని మలుచుకుంటుంది తాను ఆడుకునే ఆటలు సైతం ఆ సంఘటనకు అనుగుణంగా ఉండేవి ఇందిర తాను ఆడుకునే ప్రతి ఆటలో బ్రిటిష్ వారిని ఎదురించి పోరాడే దేశభక్తురాలి గానే తనను ఊహించుకుంటూ ఆడుకునేది ఆమె ఆటలు హామీలు దేశభక్తిని ఎంత బాగా నింపాయ అంటే ఆమె స్వాతంత్ర పోరాటంలో చిన్నతనంలోనే తన తోటి వారితో కలిసి పాల్గొనేలా చేశాయి విద్యాభ్యాసం తల్లి మరణం పూణే విశ్వవిద్యాలయం నుండి మెట్రిక్ పరీక్షలు ఆమె ఉత్తీర్ణులు అయింది రవీంద్రనాథ్ ఠాగూర్ స్థాపించిన శాంతినికేతన్ లో చేరింది అక్కడ క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడిపింది తరచుగా కారాకారానికి వెళ్లడం మూలాన కమల నెహ్రూ ఆరోగ్యం చెడిపోయింది ఆమెను చికిత్స కోసం సిజర్ లాంటి కు తీసుకువెళ్లారు తల్లికి తోడుగా ఆమె అక్కడే ఒక బడిలో చేరింది ఇంత చికిత్స చేయించినా కమల నెహ్రూ ఆరోగ్యం కుదుటపడలేదు పైగా అంతకంతకు క్షీణించింది ఎందరో 17 సంవత్సరాల వయస్సు వచ్చేటప్పటికి ఆమె ఎంతో అభిమానించే తల్లి మరణం ఆమెని ఒంటరితనం చేసింది తల్లి మరణం వలన ఏర్పడిన ఒంటరితనం నుండి ఆమె త్వరగా కోలుకోవాలని ఆమె ఐరోపాలోనే చదవాలని నెహ్రూ నిర్ణయించినాడు అక్కడ ఆమె చదువు ఆమెకు మనోధైర్యాన్ని వ్యక్తిత్వాన్ని సరైన రీతిలో నిర్మించుకొని నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడానికి సహాయపడుతుందని నెహ్రూ గారి ఆశయం తండ్రి ఆశయానికి అనుగుణంగా నడుచుకోవాలి అని ఎందర కూడా నిర్ణయించుకుని పశ్చిమ విద్యను అభ్యసిస్తూ ఆమె తనలోని సంకోచాన్ని ఒంటరితనాన్ని వదిలించుకుంది లండన్ లో ఎక్కువ రోజులు గడిపింది ఇంగ్లాండ్ లోని ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలోని సోమర్ విల్లారులో చదివేటప్పుడు స్వాతంత్రం సంపాదించడం కోసం లండన్లు స్థాపించబడిన ఇండియా లీగ్ లో 1930 లో చేరింది ఆ తరువాత లండన్ లోని ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చదువుకునే సమయంలోనే పాత్రికేయుడు ఫిరోజ్ గాంధీతో స్నేహం ఏర్పడింది ఫిరోజ్ ఖాన్ తో స్నేహం ఆమె ఒంటరితనాన్ని పోగొట్టింది వివాహము ఫిరోజ్ ఖాన్ తో పరిచయం క్రమంగా పరిణామానికి దారితీసింది ఫిరోజ్ గాంధీ నెహ్రూ కుటుంబానికి తెలిసిన వాడు మాత్రమే కాదు స్నేహితుడు కూడా ఇందిరకు అతని వ్యక్తిత్వం బాగా నచ్చింది అతనిని వివాహం చేసుకోవాలని నిశ్చయించుకుంది ఫిరోజ్ పూర్వీకులు పరిషియా నుండి భారతదేశానికి వలస వచ్చి స్థిరపడ్డారు వారు పార్సీలు నెహ్రూ కాశ్మీరీ బ్రాహ్మణ కుటుంబానికి చెందినవారు అందువల్ల ముందు నెహ్రూ వీరి వివాహానికి అంగీకరించలేదు నెహ్రూ ఇందిర నిశ్చయాన్ని విని గాంధీ సలహాన్ని తీసుకోవాల్సిందిగా ఇందులో కోరినాడు గాంధీ వీరి ప్రేమను అర్థం చేసుకొని వారి వివాహానికి అంగీకరించాల్సిందిగా నెహ్రూను కోరినాడు మహాత్మా గాంధీ ఒప్పించడంతో 1942లో హిందీలో ఫిరోజ్ ఖాన్ల వివాహం జరిగింది ప్రధానమంత్రిగా 1964లో ప్రధాని పదవిని చేపట్టిన శాస్త్రి గారు తాసిఖండ్ నగరంలో 10 జనవరి 1966 రోజున గుండెపోటుతో మరణించినాడు గురజాలిలాల్ నంద కొద్ది కాలం పాటు తాత్కాలిక సమరయోధుల పరిచయాలను కలిగి ఉండటమే కాక వారి మధ్యనే పెరగడం అనేక దేశాలను చూడడమే కాక ఎంతో మంది ప్రపంచ నేతలతో పరిచయాలను కలిగి ఉండడం రాష్ట్ర కుల మతాలకు అతీతంగా నవీన భావాలను కలిగిన ఆమె ఆదర్శం ఆమె 24 జనవరి 1966 రోజున మొదటిసారి ప్రధానమంత్రి బాధ్యత స్వీకరించి దేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా చరిత్ర సృష్టించింది నేటి వరకు కూడా మరో మహిళ ఆస్థానాన్ని చేపట్టలేదు ఇందిరా ప్రధాన మంత్రి అయ్యేది నాటికి కాంగ్రెస్ పార్టీ రాజకీయాలు ఏమంత సజావుగా లేవు అంతర్గత కొమ్ములాటలు అప్పుడే ప్రారంభమయ్యాయి పార్టీలో మురాజీ దేశాయి లాంటివారు అసమ్మతివాదులుగా తమ గళాన్ని వినిపించినారు ప్రధానమంత్రి పదవికి జరిగిన పోటీలో ఇందిరాగాంధీ మురారి దేశాలను అప్పటి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి కామరాజ్ మద్దతుతో సిండికేట్ సహాయంతో 355-169 ఓట్లతో ఊడించి దేశ మూడవ ప్రధానమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టింది మురార్జీ దేశాయ్ ఇందిరను మూగ బొమ్మ గుంగిగుడియా అని అభివర్ణించాడు అయితే అది సరైనది కాదని ఇందిర మూన్ ముందు తన చర్యలు ద్వారా నిరూపించుకుంది ఆమె ధైర్యం సమయస్ఫూర్తితో చర్యలు గైకొనే రీతి ఆమెకు ఎన్నో సంవత్సరాలు ప్రధాని పదవిలో ఉండేటట్లు చేశాయి ఆమె ప్రధాన పదవిని చేపట్టే వరకు ఆమె తన చర్యలను తన ఆలోచనలను బహిరంగపరచలేదు స్త్రీ శక్తిని ఎక్కువగా అంచనా వేసి ఆ రోజుల్లో ఒక మహిళ ప్రధానమంత్రిగా అంత పెద్ద దేశాన్ని అంతమంది ప్రజలను తనకున్న తక్కువ అనుభవంతో ఎలా పరిపాలిస్తుందో అని ప్రపంచం మొత్తం గమనిస్తుంది వారందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఆమె కొద్ది కాలంలోనే తన సమర్థతను నిరూపించుకుంది ఆమె ప్రధానంగా సాంప్రదాయ పద్ధతులకు నవీన భావాలు గల యువతరానికి జరిగే పోరాటముగా ఆమె చెప్పింది సామాన్యుని అండ రాజకీయనేతలకు ఎంత ముఖ్యమో ఆమెకు తెలుసు అందుకే తాను కార్యాలయానికి వెళ్లే ముందు దేశం నలుమూలల నుండి తనను కలవడానికి వినేది వారిచే వినుతను స్వీకరించేది వాటిని అంతటితో వదిలేయకుండా వాటికి తగ్గ చర్యలను తీసుకోవాల్సిందిగా వెంటనే ఆదేశాలు ఇచ్చేది గరీబీ హఠావ్ ఎలాగైనా ఇందిరాగాంధీని పదవి చూత్తురాలుగా చేయాలని ఎత్తుగడలు వేసే నేతలు ఇందిరా హఠావ్ ఇందిరను తొలగించండి అనే నినాదంతో ప్రచారం మొదలు పెట్టినారు ఎత్తులకు పై ఎత్తులు వేయగల నేర్పరి ఇందిరా గరీబీ హటావో పేదరికనే పారద్రోలండీ అనే నినాదంతో తన ప్రచారాన్ని నిర్వహించింది 43 రోజులపాటు దేశమంతా పర్యటించింది 36000 పర్యటనలో 300 సభలను నిర్వహించి కొన్ని లక్షల మంది ప్రజలను కలుసుకుంది ఆమెను చూసిన ప్రజల కళ్ళు ఆనందంతో మెరిసినాయి వారందరికీ దృష్టిలోనూ ఆమె వారి కోసం పోరాడే ఒక గొప్ప యోధురాలు ప్రజలే ఆమె బలం వారిచ్చే తీర్పు తనకు అనుకూలంగా ఉంటుందని తెలిసిన ప్రత్యక్షంగా వారిని కలిసి కాంగ్రెస్ ఆర్ ను గెలిపించవలసిందిగా కోరింది రాజకీయాల్లోకి



రాజీవ్ గాంధీ 1980 జనవరిలో ప్రధానిగా పదవిని చేపట్టిన హిందువులకు జూన్ లో అనుకోని కష్టం ఎదిరింది జూన్ 23న సంజయ్ గాంధీ విమానం కూలి మరణించినాడు ఆమెకు కలిగిన శోఖాన్ని వర్ణించడం ఎవరి తరం కాదు అయినా ఆమె అంతటి కష్టాన్ని కడుపులో దాచుకొని గంభీరాణి ప్రదర్శించింది ఆమె పెద్ద కుమారుడు రాజీవ్ గాంధీ పైలట్గా తన ఉద్యోగానికి రాజీనామా చేసి సోదరుని మరణంతో కృంగిన తల్లికి తన అండదండలు అందించినాడు కానీ సంజయ్ గాంధీ భార్య మేనక గాంధీ ఆమెకు దూరమయింది 1983లో అలీనోద్యమ దేశాల సమావేశాన్ని భారతదేశంలో నిర్వహించినారు కామన్వెల్త్ సమావేశాన్ని కూడా భారతదేశంలో నిర్వహించినారు దీని ద్వారా భారత దేశ కీర్తిని ప్రపంచ అత్యున్నత స్థానంలో ఉంచింది భారత అత్యుత్తమ వ్యక్తిగా ఎంపిక 2012లో ది హిస్టరీ ఛానల్ రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను ఏడవ స్థానంలో ఎంపికైంది అంతిమ క్షణాలు ఆమె తనపై హత్యాయత్నం జరగవచ్చని అనుమానిస్తూనే ఉంది ఆమె తన మరణం హింస వల్ల వచ్చిన ఆశ్చర్యం లేదని ఎవరని ప్రయత్నాలు చేసినా ఆఖరి రక్తపు బొట్టు ఇంకిపోయే వరకు తాను దేశం కోసం శ్రమిస్తానని ప్రజలపై తనకు గల ప్రేమను ఎవరు చంపలేదని పత్రికల్లో ప్రకటించింది ఆమె అన్నట్లుగానే 31 అక్టోబర్ 1984 రోజున ఆమె అంగరక్షకులే ఆమెను కాల్చి చంపినారు ఆమెను చంపిన ఇద్దరు అంగరక్షకులు సిక్కులే స్వర్ణ దేవాలయం దెబ్బతినడం వలన ఏర్పడిన ద్వేషానికి బలైపోయింది 1984లో స్వర్ణ దేవాలయంలో సైనికులను పంపి ఆపరేషన్ బ్లూ స్టార్ నిర్వహించి సిక్కు నాయకుడు సంత్ జర్మన్ సింగ్ బింద్రన్ వాలేను హతమార్చింది చివరకు అదే ఆమె ప్రాణాలకు ముక్కు తెచ్చింది చివరి రక్తపు బొట్టు దాకా దేశం కోసమే ధారపోస్తానని ఆమె మాటలు 66 ఏటా నిజం అయ్యాయి న్యూజిలాండ్ లోని అతిపెద్ద గురుద్వారాలో ఇందిరాగాంధీ హంతకులు సత్వంత్ సింగ్ బియాంత్ సింగ్ లోతో పాటు కుట్ర దారుడు కేహర్ సింగ్ లకు అమరవీరుల సరసన చోటు కల్పించడం నిరసనలకు కారణమైంది వీరిని షాహిద్ బాయిలుగా అభివర్ణిస్తూ రూపొందించిన చిత్రపటాలకు సిక్కుమత విశ్వాసాల కోసం ప్రాణాలు విడిచిన వారి పటాల పక్కనే ప్రచురించినారు ఈ పరిణామంతో ఆక్లాండ్ లోని సిక్కు మతస్తుల్లో విభజన ఏర్పడింది ఇతర వర్గాలు ప్రజలు ఆకాశకుడు అయ్యారు సంతానం వారసులు ఇందిరా గాంధీకి ఇద్దరు కుమారులు రాజీవ్ గాంధీ 1944 నుండి 1991 వరకు సంజయ్ గాంధీ 1946 నుండి 1980 వరకు సంజయ్ గాంధీని రాజకీయాల్లోకి తెచ్చి అత్యవసర పరిస్థితి కాలంలో తీవ్ర విమర్శలను ఎదుర్కొంది సంజయ్ ని తన రాజకీయ వారసుడిగా తీర్చిదిద్దాలన్న సమయంలో విమాన ప్రమాదంలో మరణించినాడు ఆ తరువాత 1981 ఫిబ్రవరిలో పైలట్ ఉద్యోగాన్ని వదిలి రాజీవ్ గాంధీ రాజకీయాల్లో ప్రవేశించినాడు విందిర హత్య అనంతరం రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి పదవిని చేపట్టి అత్యంత పిన్నవయసులో ఆ పదవిని చేపట్టిన రికార్డు సృష్టించినాడు అయితే బోఫోర్స్ కేసులో ఇరుక్కొని ఎన్నికలలో మే నెలలో శ్రీపెరంబదూరులో ఎన్నికల ప్రచారం సమయంలో తమిళేయలం మానవ బాంబుదారీలో ప్రాణాలు కోల్పోయినాడు రాజీవ్ గాంధీ భార్య సోనియా గాంధీ పార్టీ అధ్యక్ష పదవిలో ఉంటూ 2004 లోక్సభ ఎన్నికలలో యూపీఏ కూటమితో కలిసి కాంగ్రెస్ పార్టీని గెలిపించింది రాజీవ్ గాంధీ కుమారుడు రాహుల్ గాంధీ కుమార్తె ప్రియాంకలు కూడా రాజకీయాల్లో ప్రవేశించినారు సంజయ్ గాంధీ భార్య భారత ప్రభుత్వపు అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నను స్వీకరించింది ఈ పురస్కారాన్ని పొందిన మొట్టమొదటి మహిళగా స్థానం సంపాదించింది 1983 1984 లో రష్యా దేశపు లెనిన్ శాంతి బహుమతి లభించింది విమర్శలు ఇందిరాగాంధీ స్వతంత్ర భారతదేశంలో పలు రాజ్యాంగ వ్యవస్థలను పతనానికి నాంది పలికిన ప్రధానిగా విమర్శలు ఎదుర్కొంది ఈరోజు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

చింత మోహన్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న చింతా మోహన్ గారికి అభినందనలు శుభాకాంక్షలు మరి శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మన మహేశ్వరం జననము 19 నవంబర్ 1954 రోజున ఆంధ్రప్రదేశ్ చెందిన పార్లమెంటు సభ్యుడు ఇతరులు భారత లోక్సభకు, 8 వ, 9 వ, 10, వ, 12, వ, 14, వ, తిరుపతి లోక్సభ నియోజకవర్గ నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున ఐదు సార్లు ఎన్నికయ్యారు పార్లమెంటు సభ్యుడు పదవీకాలం, 8,9,10,12,14, లోక్ సభకు సభ్యులుగా ఎన్నికయ్యారు నియోజకవర్గ తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం వ్యక్తిగత వివరాలు జననము 19 నవంబర్ 1954 రోజున తిరుపతి ఆంధ్ర ప్రదేశ్ భారత దేశంలో జన్మించినాడు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ జీవిత భాగస్వామి రేవతి సంతానం ఒక కుమారుడు ఒక కుమార్తె నివాసం తిరుపతి బాల్యము చింతామోహన్, 11,11,1954, రోజున చిత్తూరు జిల్లా తిరుపతి పట్టణంలో జన్మించిన వీరి తల్లిదండ్రులు శ్రీ నారాయణ తల్లి సుబ్బమ్మ గారు విద్య వీరు తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఎంపీపీ ఎస్ పట్టే పొందినాడు కుటుంబము వీరికి, 11,11,1983, రోజున రేవతి గారితో వివాహం జరిగింది వీరికి ఒక కుమార్తె ఒక కుమారుడు నివాసము శాశ్వతని చిరునామా రామచంద్ర నగర్ తిరుపతి చిత్తూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తాతకాలిక చిరునామా ప్రస్తుతం సౌత్ అవేన్యూ న్యూఢిల్లీ జీవిత ప్రస్థానం చింత మోహన్ 1984 లో 8వ లోక్ సభకు జరిగిన ఎన్నికలలో తిరుపతి లోక్సభ నియోజకవర్గానికి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి ఎన్నికయ్యా తర్వాత 1989లో జరిగిన ఎన్నికల్లో కూడా గెలుపొందినారు మూడవసారి 1998లో 12వ లోక్సభకు జరిగిన ఎన్నికల్లోను కూడా గెలుపొందినడు ఈ సమయంలో వీరు రసాయనాలు ఎరువులు శాఖ మంత్రిగా సేవలందించాడు 2004 జరిగిన లోక్సభ ఎన్నికల్లో కూడా 5వ సారి లోక్ సభకు ఎన్నికై సేవలందించాడు వీరు అనేక పార్లమెంటు కమిటీలలో సభ్యులుగా పనిచేసిన 2009లో జరిగిన 15వ లోక్ సభకు ఆరో పర్యాయం ఎన్నికయ్యాడు ఈరోజు చింతా మోహన్ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డుపొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కరుణాటి సదా మీ సేవలో మీ కర్ణాటక నియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటిచింది విమర్శలు ఇందిరాగాంధీ స్వతంత్ర భారతదేశంలో పలు రాజ్యాంగ వ్యవస్థలను పతనానికి నాంది పలికిన ప్రధానిగా విమర్శలు ఎదుర్కొంది ఈరోజు మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

రక్తదాత



మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేది : 19-11-2026 నిర్మల్ జిల్లా ప్రతినిధి నల్లోల్ల లక్ష్మణ్. మనిషికి జీవితంలో మితంగా ఉండాల్సినవి... ఆశలు, ఆలోచనలు, ఖర్చులు, తిండి, నిద్ర, కోరికలు, వ్యామోహం... అలాగే మనిషి శరీరంలో కూడా రక్తం తగిన మోతాదులోనే ఉండాలి. అవసరానికి మించి ఉన్నా ఆరోగ్యానికి మంచిది కాదు... ఆ ఉద్దేశంతోనే ఈ రోజు రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం మహాదానం... ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం...

ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిసిన మునిదేవునిపల్లి రైతులు.. సమస్యలు పరిష్కరించాలని వినతి

భూ రికార్డుల్లో అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి..

రైతులకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌లి



మహాన్ న్యూస్ సంగారెడ్డి టౌన్ రిపోర్టర్ మహేందర్ నవంబర్ :19 సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండాపూర్ మండలం మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన రైతులు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిసి తమ భూ సమస్యలను వివరించి, పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని సర్వే నంబర్ 92కు సంబంధించిన భూముల విషయంలో భూ రికార్డుల్లో నెలకొన్న సమస్యలు, భూముల విస్తీర్ణంలో తేడాలు, పంట రుణాలు, చెల్లింపుల్లో అవకతవకలు చోటుచేసుకున్నాయని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా తమకు రెండు ఎకరాల భూమి ఉన్నప్పటికీ రికార్డుల్లో ఒక ఎకరం 20 గుంటలుగా చూపిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి, వాస్తవాలను వెలికితీసి, బాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి సమస్యలను సానుకూలంగా విని, ప్రతి అంశాన్ని పరిశీలించారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, రైతులకు తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి భూ రికార్డుల్లో ఉన్న సమస్యలు, భూముల విస్తీర్ణంలో తేడాలపై సమగ్ర విచారణ జరిపించి, న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా పారదర్శకంగా విచారణ చేపట్టి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీడీసీ చైర్మన్ బుచ్చిరెడ్డి , మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

ఝాన్సీ లక్ష్మీబాయి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు

ఝాన్సీ లక్ష్మీబాయి ఉత్తరప్రదేశ్ లోని ఝాన్సీ రాజ్యాని పాలించిన రాణి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 19 నవంబర్ 1828 రోజున ఉత్తర భారత దేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి రాణి 1857 లో ఆన్లైన్లో పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర సంగ్రామంలో ప్రముఖ పాత్ర పోషించింది భారతదేశంలోని బ్రిటిష్ పాలనలో ఝాన్సీ కి రాణి ప్రసిద్ధికెక్కినది 1857 లో భారతదేశ తిరుగుబాటు దారులలో ముఖ్యమైన వాళ్లలో ఈమె ఒకరు భారత దేశంలోని బ్రిటిష్ పాలనను అడ్డుకున్న వాళ్లకి ఈమె గుర్తుగా నిలిచినారు భారతదేశం జోన్ ఆఫ్ ఆర్క్ గా ఆమె భారత దేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయింది ఇతర పేర్లు మను మణికర్ణిక జన్మస్థలం కాశి నిర్వాణ స్థలము గ్వాలియర్ భారతదేశం ఉద్యమం భారత స్వాతంత్ర ఉద్యమం ఝాన్సీ లక్ష్మీబాయి అసలు పేరు మణికర్ణిక ఆమె 1828 సంవత్సరంలో నవంబర్ నెల 19వ తేదీన మహారాష్ట్రకు చెందిన సతారాలు ఒక ఎుతీుఎఱ వారణాసిలో విక్రమ నామ సంవత్సరం బహుళ పంచమినాడు జన్మించింది డి బి పరాస్నిస్ అనే చరిత్రకారుడు రాణి 19 నవంబర్ 1835 రోజున జన్మించినట్లు ఆమె జీవిత చరిత్రలో పేర్కొన్నాడు కానీ దీనికి వేరే చారిత్రా ఆధారాలు లేకపోవడం వలన 18 28 అన్నిచోట్ల ఆమోదించబడుతున్నది దీనికి ఆధారం 1854లో జాన్ లాంగ్ అనే ఆంగ్లేయుడు రాణిని కలవడానికి వెళ్ళినప్పుడు ఆమె తరపు గుమస్తా ఆయనకు రాణి 26 ఏళ్ల స్త్రీ అని చెప్పడం జరిగింది ఆమె తల్లిదండ్రులు మూడో పంత్ తంబి భాగి రతి బాయిలు వీళ్లది సాంప్రదాయ యాదవ్ కుటుంబం ఆమె తల్లి చాలా తెలివైనది ఆధ్యాత్మికత ధోరణి మెండుగా కలది పేరు మణికర్ణిక కాగా ఆమెను ముద్దుగా మను అని పిలుచుకునేవారు మను నాలుగేళ్ల ప్రాయంలో ఉండగానే ఆమె తల్లి కన్ను మూసింది దాంతో ఆమెను పెంచాల్సిన బాధ్యత తండ్రి మీద పడింది మన తండ్రి రెండవ బాజీరావు భీష్మ దగ్గర సైనిక అధ్యక్షుడిగా పని చేసినాడు బాజీరావు పంత్ ను బీరు కు పిలిపించి ఆశ్రయమిచ్చి ఆదుకున్నాడు బాజీరావు కు సంతానం లేకపోవడంతో నానాసాహెబ్ అనే బాలుడిని దత్తత తీసుకున్నాడు నానాసాహెబ్ అతని పినతండ్రి కుమారుడు రావు సాహెబ్ మానుబాయిని తమ చెల్లెలుగా ఆదరించినాడు వీరు ముగ్గురు కలిసే విద్యలని నేర్చుకున్నారు కత్తి సాము గుర్రపు స్వారీ తుపాకీ పీల్చడం వంటి విద్యలు అంటే మనుకు మక్కువ ఎక్కువ ఖడ్గం ధరించి కళ్లెం బిగించి గాలి విసురుతూ ఉన్నట్టుగా ఎగిరే కురులతో గుర్రపు స్వారీ చేస్తూ నానాసాహెబ్ బెంట మనోభాయ్ దూసుకుపోయేది వివాహం లక్ష్మీబాయికి 13 ఏళ్ల వయసులోనే 1842లో ఝాన్సీ పట్టణానికి రాజైన గంగాధర్ రావు నివల్ కారుతో వివాహమైంది దీంతో ఆమె ఝాన్సీ పట్టణానికి మహారాణి అయింది అప్పటి ఆచారాల ప్రకారం మహారాణి అయిన తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయి అయింది 1851 లో లక్ష్మీబాయికి ఒక కుమారుడు జన్మించినాడు అయితే ఆ పిల్లవాడు నాలుగు నెలల వయసులోనే కన్నుమూసినాడు బిడ్డ మరణం నుండి తీరుకోలేని గంగాధర్ రావుకు 1853 లో వివరీతమైన అనారోగ్యం సోకింది వేరే బిడ్డను ఎవరైనా దత్తత తీసుకోమని అందరూ సలహా ఇచ్చినారు దాంతో ఆయనకు దూరపు బంధువైన వాసుదేవ నివల్కర్ కుమారుడైన దామోదర్ రావు అనే పిల్లవాడిని చనిపోవడానికి కేవలం ఒక్కరోజు ముందుగానే దత్తత తీసుకున్నారు 21 నవంబర్ 1853 రోజున గంగాధర్ రావు మరణించినాడు ఆక్రమణ వివాహం తర్వాత ఆమె పేరు లక్ష్మీబాయిగా మార్చబడింది సభలు ఆమె తండ్రికున్న ప్రాబల్యం వలన మిగిలిన యువతులు ఎవరైతే జనానికి నిర్బంధం చేయబడి ఉంటారు వాళ్లకంటే ఎక్కువ స్వాతంత్రం ఈమెకు ఉండేది ఆమె సాయుధలం గుర్రపు స్వారీ విలువిద్యలలో ప్రావీణ్యం సంపాదించింది అంతేకాకుండా తన స్నేహితురాలందరినీ చేర్చుకొని సభలో ఒక సైన్యాన్ని తయారు చేసింది గంగాధర్ రావు మరణించే సమయానికి దశాసి భారత గవర్నర్ జనరల్ గా ఉన్నాడు హిందూ సాంప్రదాయం ప్రకారం దామోదర్ రావు రాజ్యానికి వారసుడు కావలసి ఉన్న బ్రిటిష్ ప్రభుత్వం అందుకు అంగీకరించలేదు దామోదర్ రావు రాజాకు రక్త సంబంధం కానందువలన అంటే దత్త సంబంధం కావున ఈస్ట్ ఇండియా కంపెనీ గవర్నర్ జనరల్ హౌసింగ్ సిద్ధాంతం ప్రకారం రావు సింహాసనాన్ని అధిష్టించి అధికారం లేదని అతనిని నిరాకరించినాడు దాంతో లక్ష్మీబాయి ఈస్ట్ ఇండియా కంపెనీకి చెందిన ఒక న్యాయవాది రాబర్ట్ ను సంప్రదించి లండన్ న్యాయస్థానంలో దావా వేసింది ఆ న్యాయవాది కేసులు చాలా చక్కగా వాదించిన లాభం లేకపోయింది కేసును న్యాయస్థానం కొట్టివేసింది ఆంగ్లేయులకు రాణిమీద కక్ష కలిగింది వారి రాజా ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు మార్చ్ 1854లో రాజు రుణపడి ఉన్న 60 వేల రూపాయలను ఆమెకు లభించే పింఛను నుంచి తీసుకున్నారు ఆమె తక్షణం ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్లాల్సిందిగా ఆదేశించినారు కానీ రాణి అందుకు సమ్మతించలేదు తాను ఝాన్సీ పట్టణాన్ని విడిచి వెళ్ళేది లేదని ప్రతిజ్ఞ చేసింది గొప్ప తిరుగుబాటు ఝాన్సీ రాణి ని ఇవ్వకూడదని నిశ్చయించుకున్నది ఆమె తన సైన్యాన్ని బలపరిచి తమకు తాముగా వచ్చిన వాళ్లను పోగు చేసి ఒక సేనలు తయారు చేసింది మహిళలకు కూడా యుద్ధ శిక్షణ ఇవ్వబడింది యుద్ధ వీరులైన గులాం గౌస్ ఖాన్ ఖుదా బక్షి లాలాబక్ష మూతి భాయ్ సుందర్ ముకుందెర్ ఖాసీబాయి దివాన్ రఘునాథ్ సింగ్ దివాన్ జవహర్ సింగ్ రాని బలగంలో ఉన్నారు మరణము ఆమె 1858 జూన్ 17 రోజున గ్వాలియర్లో యుద్ధ సమయంలో తన ఎనిమిదవ యుద్ధ గుర్రంతో మరణించింది అది గ్వాలియర్ లోని దగ్గర కోతికి చేరిలో జరిగింది ఆమె యుద్ధ వీరులకు యుద్ధ బట్టలు తొలగించి గ్వాలియర్ కోటను రక్షించడానికి యుద్ధానికి తీసుకువెళ్లి అది ఇప్పుడు ఉత్తరప్రదేశ్లో ఉండే లక్నోకి పడమరగా 120 మైళ్ళ దూరంలో ఉంది మూడు రోజుల తర్వాత బ్రిటిష్ వాళ్ళు వాలియర్ ను ఆక్రమించుకున్నారు గ్వాలియర్ యుద్ధ నివేదిక ప్రకారం జనరల్ సర్ ఘూస్ రోస్



ఆమెను చాలా చెప్పుకోదగిన అందమైనది తెలివైనది పట్టుదలగలది అని తిరుగుబాటు నాయకులు కెల్లా అతి భయంకరమైనది అని వర్ణించినాడు కానీ కొరతగా ఉన్న శవాన్ని గుర్తించి అది రాణి అని నమ్మించినారని పరాక్రమ పటాలమును గా చెప్పబడే ఆమె గ్వాలియర్ యుద్ధంలో చనిపోలేదని కెప్టెన్ రీస్ నమ్మబడి ది ఝాన్సీ మహారాణి బ్రతికే ఉంది అని బహిరంగంగా ప్రకటించినడు ఆమె ఎక్కడైతే మరణించిందో అక్కడే అదే రోజు ఆమెకు అంతక్రియలు జరిగాయని నమ్మకం ఆమె పరీక్షా కిరిలలో ఒకరు అంత్యక్రియలు సన్నహాలకు సహాయపడింది ఆమెకున్న ధైర్యము పరాక్రమము వివేకము భారతదేశంలో 19వ శతాబ్దంలో మహిళలకు ఉన్న అధికారం పై ఆమెకు ముందు చూపు ఆమె చేసిన త్యాగాలు ఆమెను స్వాతంత్ర పోరాటంలో ఒక ప్రసిద్ధ వ్యక్తిగా నిలిపారు ఝాన్సీ గ్వాలియర్ లో ఆమె గుర్తుగా కంచు విగ్రహాలను స్థాపించినారు రెండింటిలోనూ ఆమె గుర్రం పైన కూర్చున్నట్లుగా చిత్రీకరించినారు ఝాన్సీ అధికారం పోయిన కొన్ని రోజులకే ఆమె తండ్రి అయిన మూడో పంత్ తాంబేని పట్టుకొని ఉరితీశారు తన దత్త పుత్రుడైన దామోదర్ రావు బ్రిటిష్ ప్రభుత్వం నుంచి భరణం ఇవ్వబడ్డాడు కానీ అతను ఎప్పుడూ తమ పిత్రార్జితాన్ని అందుకోలేదు అది రాణి గారి పెంపకం ఈరోజు ఝాన్సీ లక్ష్మీబాయి గారి జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజాసేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫీచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగని యోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

జితేంద్రనాథ్ గోస్వామి గారి జన్మదినము సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు తెలుపుతూ కర్నాటి మనోహర్



ఈరోజు జన్మదినం జరుపుకుంటున్న జితేంద్రనాథ్ గోస్వామి గారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం జననము 18 నవంబర్ 1950 రోజున అస్సాంలోని జోహార్ కు చెందిన ఒక భారతీయ శాస్త్రవేత్త అతను చంద్రయాన్, 1 యొక్క ప్రధాన శాస్త్రవేత్త మరియు ఈ ప్రాజెక్టు డెవలపర్ కూడా అతను గుజరాత్ లోని అహమదాబాద్ లో ఉన్న ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ కి డైరెక్టర్ గా పని చేసినాడు అతను చంద్రయాన్, -2 మరియు మంగల్యాండ్లతో కూడా సంబంధం కలిగి ఉన్నాడు పుట్టింది 18 నవంబర్ 1950 రోజున ప్రస్తుతం వయసు వై అర్ సంవత్సరములు జన్మస్థలం జోర్హాట్ అస్సాం భారతదేశం విద్య కాటన్ కళాశాల గౌహతి విశ్వవిద్యాలయం టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ గుజరాత్ విశ్వవిద్యాలయం ప్రసిద్ధి చెందింది చంద్రయాన్, -1 చంద్రయాన్, -2 అవార్డులు నాసా పబ్లిక్ సర్వీస్ గ్రూప్ అచీవ్మెంట్ అవార్డు 1986 శాంతి స్వరూప్ భట్నాగర్ ప్రైస్ 1994 కమల్ కుమారి జాతి అవార్డు 2003 అస్సోంరత్న అవార్డు 2015 పద్మశ్రీ 2017 శాస్త్రీయ వృత్తి క్షేత్రాలు ఖగోళ భౌతిక శాస్త్రం భౌతిక పరిశోధన ప్రయోగాల భారత అంతరిక్ష పరిశోధన సంస్థ విద్య గోస్వామి జోహార్ లో తన పాఠశాల విద్యను ప్రారంభించినాడు 1965లో ఏహెచ్ఎస్ఇసి నిర్వహించిన ఉన్నత మాధ్యమిక పరీక్షలు ఆయన ఆరవ స్థానంలో నిలిచినాడు ఆ వెంటనే భౌతిక శాస్త్రం అభ్యసించడానికి కాటన్ కళాశాలలో చేరినాడు ఆయన గౌహతి విశ్వవిద్యాలయం నుండి ఎంఎస్సీ పట్టా పొంది పీహెచ్డీ కోసం టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ లో చేరినాడు ఈ సమయంలో ఆయన బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో పోస్ట్ గ్రాడ్యుయేట్ పరిశోధక విద్యార్థిగా కూడా పనిచేసినాడు 1978లో ఆయన గుజరాత్ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పట్టా పొందినాడు పరిశోధన తన పిహెచ్డి తర్వాత గోస్వామి యు సి బర్కలి సెయింట్ లూయిస్ లోని వాషింగ్టన్ విశ్వవిద్యాలయం లూనార్ అండ్ ప్లానిటరీ ఇన్స్టిట్యూట్ మరియు మ్యాక్స్ ప్లాంక్ ఇనిస్టూట్ తో సహా వివిధ సంస్థలలో పరిశోధనలు నిర్వహించినాడు ఆయన పరిశోధన ప్రధానంగా పౌర వ్యవస్థ మరియు ఖగోళ భౌతిక శాస్త్రం పై కేంద్రీకృతమైంది సహకార ప్రయత్నాల ద్వారా సౌర వ్యవస్థ ఏర్పడే సమయంలో దానికి ప్రధాన శక్తి వనరు దాని అర్ధాయుషులు ఉన్న 26 ఏ న్యూక్లిడ్ అతని సూచించే ఆధారాలు సమర్పించబడ్డాయి గోస్వామి కాస్మిక్ కిరణాలు మరియు అధ్యయనాలకు కూడా దోహదపడ్డాడు దీని ఫలితంగా వివిధ అవిష్కరణలు మరియు నిర్ధారణలో వెలుపడ్డాయి ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ లో ఆయన అన్వేషణ ప్రాజెక్టులలో పాల్గొన్నారు మరియు ఇస్రో ప్రారంభ దశలలో దానికి సహకరించినాడు ఆయన కాస్మిక్ రే ప్రయోగానికి అసోసియేట్ శాస్త్రవేత్తగా మరియు స్పేస్ ల్యాబ్ త్రీ అంతరిక్ష నౌకలో చంద్రుని నమూనాలకు ప్రధాన శాస్త్రవేత్తగా ఉన్నారు అదనంగా ఆయన 2016 నుండి 2018 మధ్య ఇన్ఫోసిస్ ప్రైస్ కోసం ఫిజికల్ సైన్సెస్ జ్యూరీలో సభ్యుడుగా ఉన్నాడు అవార్డులు భారత జాతీయ విజ్ఞాన సంఘం వారి యువ శాస్త్రవేత్త పురస్కారం 1978 నాసా పబ్లిక్ సర్వీస్ గ్రూప్ ఆఫ్ 1986 శాంతి అవార్డు 1994 కమల్ కుమారి జాతీయ శాస్త్ర సాంకేతిక పురస్కారం 2003 ఆసియా ఓషియానియా జియో సొసైటీ వారి ఆక్స్ఫర్డ్ అవార్డు 2014 అస్సాం రత్న 2015 అస్సాం ప్రభుత్వ అత్యున్నత పురస్కారం పద్మశ్రీ 2017 భారత్ ప్రభుత్వం ద్వారా ఆసియన్ సైంటిస్ట్ 100 ఆసియన్ సైంటిస్ట్ 2018 ఫిజిక్స్ అకాడమీ ఆఫ్ ది నార్త్ ఈస్ట్ 20 24 గోస్వామి 2007లో ఆస్ట్రోనామికల్ సొసైటీ ఆఫ్ ఇండియాకు అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు ఆయన వరల్డ్ అకాడమీ ఆఫ్ సైన్స్ ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మరియు యూరోపియన్ అసోసియేషన్ ఆఫ్ జియో కెమిస్ట్రీ మరియు అనేక ఇతర జాతీయ అంతర్జాతీయ ఖగోళ శాస్త్ర సంఘాలలో సభ్యులుగా ఉన్నాడు ఈరోజు జితేంద్రనాథ్ గోస్వామి గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు మరియు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు, బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భారత ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ దంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు పొందిన కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు మీ కర్నాటి సదా మీ సేవలో మీ కర్నాటి అలుపెరుగనియోధుడు బిసి ఉద్యమ నాయకుడు మీ అందరికీ సుపరిచితుడు మీ అభిమాన నాయకుడు మీ కర్నాటి

భారత్-జపాన్ బంధం మరింత బలోపేతం!

టోక్యో: భారత్, జపాన్ మధ్య రక్షణ, వ్యూహాత్మక సంబంధాలు మరో కీలక మలుపు తిరుగుతున్నాయి. మారుతున్న అంతర్జాతీయ పరిణామాలు, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పెరుగుతున్న భద్రతా సవాళ్ల నేపథ్యంలో ఇరు దేశాలు తమ భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయించాయి. రక్షణ సాంకేతికత అభివృద్ధి, యుద్ధ నౌకల ఆధునికీకరణ, సముద్ర భద్రత, సైనిక సమాచార మార్పిడి వంటి అంశాల్లో సహకారాన్ని పెంచుకోవాలని అంగీకరించాయి. ముఖ్యంగా యూనికార్న్ ప్రాజెక్టుకు సంబంధించిన రక్షణ ఒప్పందాలను త్వరితగతిన పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాయి. టోక్యోలో జరిగిన నాలుగో భారత్--జపాన్ 2+2 విదేశాంగ, రక్షణ మంత్రుల సమావేశంలో ఈ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జపాన్ విదేశాంగ మంత్రి తోషిమిత్సు మోటెగి, రక్షణ మంత్రి షింజిరో కొయిజుమి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ద్వైపాక్షిక సంబంధాలతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రతా పరిణామాలపై విస్తృతంగా చర్చించారు.

యూనికార్న్ ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి

భారత్--జపాన్ రక్షణ భాగస్వామ్యంలో యూనికార్న్ ప్రాజెక్టు కీలకంగా మారనుంది. నౌకాదళ యుద్ధ నౌకల కోసం ప్రత్యేక స్టెల్త్ మాస్ట్ సాంకేతికతను అభివృద్ధి చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశం. యుద్ధ నౌకల్లోని రాడార్, కమ్యూనికేషన్, ఇతర ఎలక్ట్రానిక్ వ్యవస్థలను సమర్థంగా అనుసంధానించే ఈ సాంకేతికత వల్ల శత్రు రాడార్లకు నౌకలు సులభంగా చిక్కకుండా ఉండేందుకు వీలవుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఒప్పందాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించారు. జపాన్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ భారత్‌లోనే అధునాతన రక్షణ పరికరాల తయారీని ప్రోత్సహించాలన్న లక్ష్యంతో ఇరు దేశాలు ముందుకు సాగుతున్నాయి.

'డిజైన్ విత్ జపాన్ -- మేక్ ఇన్ ఇండియా' విధానంలో రక్షణ ఉత్పత్తుల తయారీని విస్తరించేందుకు ఇరు దేశాలు ఆసక్తి చూపుతున్నాయి. నీటి అడుగున పనిచేసే పరికరాలు, క్షిపణి సాంకేతికత, అధునాతన రక్షణ వ్యవస్థల తయారీలో పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించాయి. దీనివల్ల భారత రక్షణ పరిశ్రమలకు జపాన్ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో పాటు స్వదేశీ తయారీ సామర్థ్యం పెరగనుంది.

సముద్ర భద్రతకు ఉమ్మడి వ్యూహం

హిందూ మహాసముద్రం, ఇండో-పసిఫిక్ ప్రాంతాల్లో సముద్ర భద్రతను మరింత పటిష్ఠం చేయడంపై భారత్, జపాన్ ప్రత్యేక దృష్టి సారించాయి. ఇటీవల కుదిరిన సముద్ర భద్రత సహకార ఒప్పందాన్ని త్వరగా అమల్లోకి తీసుకురావాలని నిర్ణయించాయి. సముద్ర, గగనతల నిఘా, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని రక్షించడం, కీలక సమాచారాన్ని పరస్పరం పంచుకోవడం వంటి అంశాల్లో సమన్వయంతో పనిచేయనున్నాయి.

ఇరు దేశాల నౌకాదళాలు పరస్పరం ఒకరి దేశంలోని నౌకా మరమ్మతు కేంద్రాలను మరొకరు వినియోగించుకునేలా ప్రత్యేక ఒప్పందాన్ని కూడా త్వరగా పూర్తి చేయాలని భావిస్తున్నాయి. సముద్రంలో అమర్చిన మందుపాతరలను గుర్తించడం, వాటిని నిర్వీర్యం చేసే సామర్థ్యాలను పెంపొందించుకోవడంపైనా సహకారాన్ని విస్తరించనున్నాయి. ఇప్పటికే ఇరు దేశాల మధ్య సైనిక సహకారం గణనీయంగా పెరిగిందని రాజ్‌నాథ్ సింగ్ గుర్తుచేశారు. భారత్‌లో నిర్వహించిన వీర్ గార్డియన్--2026 వైమానిక విన్యాసాల్లో తొలిసారిగా జపాన్ వైమానిక దళ యుద్ధ విమానాలు పాల్గొనడం కీలక పరిణామమని పేర్కొన్నారు. అక్టోబర్ 13న టోక్యోలో జరిగిన మూడో భారత్--జపాన్ రక్షణ పరిశ్రమల వేదిక సమావేశం కూడా రక్షణ రంగ భాగస్వామ్యానికి దోహదపడిందని తెలిపారు.

బహుళ ధ్రువ ప్రపంచ నిర్మాణమే లక్ష్యం

అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక పరిస్థితులపైనా ఇరు దేశాల మంత్రులు చర్చించారు. ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధాలు, ఆర్థిక అనిశ్చితులు, వాణిజ్య సమస్యలు, సరఫరా వ్యవస్థల్లో ఎదురవుతున్న అవరోధాలు ఇంధనం, ఆహారం, ఆరోగ్యం, వాణిజ్య భద్రతపై ప్రభావం చూపుతున్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ పేర్కొన్నారు.

ఇలాంటి పరిస్థితుల్లో భారత్, జపాన్ వంటి విశ్వసనీయ భాగస్వామ్య దేశాల మధ్య సహకారం ఎంతో అవసరమని అభిప్రాయపడ్డారు. ఇరు దేశాలు కలిసి పనిచేయడం ద్వారా ఆసియాలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ కీలక పాత్ర పోషించగలవని అన్నారు. బహుళ ధ్రువ ఆసియా, బహుళ ధ్రువ ప్రపంచ నిర్మాణానికి భారత్--జపాన్ భాగస్వామ్యం దోహదపడుతుందని స్పష్టం చేశారు.

అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరాన్ని కూడా ఇరు దేశాలు గుర్తించాయని తెలిపారు. ప్రపంచ వ్యవస్థలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు తగిన ప్రాతినిధ్యం, ప్రాధాన్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

క్వాడ్ భాగస్వామ్యంతో ఇండో-పసిఫిక్‌కు భరోసా

ఇండో-పసిఫిక్ ప్రాంతం స్వేచ్ఛగా, బహిరంగంగా, సురక్షితంగా ఉండాలన్న లక్ష్యంతో క్వాడ్ భాగస్వామ్య దేశాలతో కలిసి పనిచేస్తున్నట్లు జైశంకర్ తెలిపారు. సముద్ర మార్గాలు, అంతర్జాతీయ వాణిజ్య మార్గాలు, సరఫరా వ్యవస్థలను కొన్ని దేశాలు తమ ప్రయోజనాలకు అనుగుణంగా వినియోగించుకునే పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా గల్ఫ్ ప్రాంతంలో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో సముద్ర రవాణా నిరంతరాయంగా కొనసాగడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రపంచ వాణిజ్యంలో సముద్ర మార్గాల ప్రాధాన్యం దృష్ట్యా వాటి భద్రతకు అన్ని దేశాలు బాధ్యత తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

యుద్ధ స్వరూపం కూడా వేగంగా మారుతోందని, స్మార్ట్ ఆయుధాలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, కృత్రిమ మేధ ఆధారిత రక్షణ వ్యవస్థల ప్రాధాన్యం పెరుగుతోందని జైశంకర్ వివరించారు. ఈ రంగాల్లో భారత్, జపాన్ కలిసి పనిచేస్తే రక్షణ సామర్థ్యాలు పెరగడమే కాకుండా పరిశోధనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌లకు కూడా కొత్త అవకాశాలు లభిస్తాయని అన్నారు.

75 ఏళ్ల దౌత్య బంధానికి ముందస్తు సన్నాహాలు

భారత్--జపాన్ దౌత్య సంబంధాలకు 2027లో 75 ఏళ్లు పూర్తికానున్నాయి. ఈ చారిత్రక మైలురాయికి ముందుగానే రక్షణ, భద్రత, సాంకేతిక రంగాల్లో సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయి. 2025 ఆగస్టులో కుదిరిన భద్రతా సహకార ఉమ్మడి ప్రకటన

రామచంద్రపురం తాజా మాజీ కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ గారి వినతమేరకు డివిజన్లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం సీఎంసీ అన్ని విభాగాల అధికారులతో కలిసి పర్యటించిన అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ లలిత శ్రావణి గారు.

నవంబర్ 19. ఎం. నవీన్ మహన్
న్యూస్ ప్రతినిధి. 9966132767.



పదవిలో లేకుండా కాని,ప్రజల సమస్యలు పరిష్కారం కోసం మీరు చేస్తున్న కృషి అభినందనీయం అని డీసీ గారు అన్నారు.ప్రజలు మీ పైన ఉన్న అభిమానం చూసి విస్మరిపోయాం అని అన్నారు.ఏ ప్రాంతంలో లేని విధంగా ప్రజాదరణ పొందిన వ్యక్తి మీరు అని డీసీ గారు పేర్కొన్నారు. ఈరోజు రామచంద్రాపురం డివిజన్ శ్రీ సాయి నగర్ కాలనీ,కాకతీయ నగర్ కాలనీ,మల్లికార్జున నగర్ కాలనీ లో జరుగుతున్న పనులను పరిశీలించి,ఇంకా మిగిలి ఉన్న పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని స్థానిక కాలనీ వాసులు తాజా మాజీ కార్పొరేటర్ గారు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అలాగే చివరి దశలో ఉన్న కాకతీయ నగర్ చిల్డ్రన్ పార్క్,కాకతీయ నగర్ మహిళా సమాఖ్య భవనం,శ్రీమతి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్,మయూరి నగర్ మహిళా సమాఖ్య భవనం,మల్లికార్జున నగర్ కాలనీ అదనపు గదుల కమ్యూనిటీ హాల్ వద్ద పర్యటించి,పర్యటించడం జరిగింది.అలాగే ఓల్డ్ రామచంద్రపురం లో మీట్ మార్కెట్,ఆర్సిపురంలో కమ్యూనిటీ హాల్ పనుల గురించి కూడా చర్చించి,వెంటనే పనులు వేగవంతం చేసి ప్రారంభించి,ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు డిప్యూటీ కమిషనర్ గారు ఆదేశించారు.వారితో స్థానిక కాలనీల అధ్యక్షులు అమృత్ సాగర్,వీర్శెట్టి,మాధవ రెడ్డి,రఘురాం రెడ్డి మరియు కాలనీ కార్యవర్గ సభ్యులు,కాలనీ వాసులు,మహిళా కమిటీ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

మహాన్ న్యూస్

అంతర్జాతీయ పురుషుల దినోత్సవం

నవంబర్ 19. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. నాన్న, తమ్ముడు, అన్న, భర్త, కొడుకు ఇలా ఆడవారి జీవితంలో అనేక బంధాలతో మగవారు భాగమై ఉంటారు. ఈ బంధాలు కొన్ని స్నేహంగా ఉంటే.. మరికొన్ని ప్రేమనిస్తాయి.. ఇంకొన్ని భరోసానిస్తే.. మరో బంధం బతుకునిస్తుంది.. ఇలా ప్రతీ సమాజంలో పురుషులు తమ బాధ్యతని నెరవేరుస్తున్నారు. మంచి నాన్నగా, మంచి భర్తగా, మంచి కొడుకుగా, మంచి అన్నగా, మంచి తమ్ముడిగా, మంచి స్నేహితుడిగా, మంచి పనిమంతుడిగా ఉన్న పురుషులందరికీ పురుషుల దినోత్సవ శుభాకాంక్షలు. ప్రస్తుతం మగవారు అయినా, ఆడవారు అయినా సమాజంలో సమానమే. ఇద్దరికీ సమాన హక్కులు ఉంటాయి. నేటి కాలంలో ఇద్దరూ కూడా సమానంగా పనిచేస్తున్నారు ముందుకు దూసుకెళ్తున్నారు. అయితే, సంసార బాధ్యతలు, బతుకు బండిని ఈడ్చే బాధ్యతలు మగవారిపై కాస్తా ఎక్కువగా ఉంటాయనే చెప్పాలి. ఈ రోజు ప్రపంచ స్థాయిలో పురుషులు ఎదుర్కొంటున్న సమస్యలను హైలైట్ చేస్తుంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఏ రోజు వస్తుందో ఆడా మగా అందరికీ తెలుసు గానీ, అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ఎప్పుడొస్తుందనేది చాలామంది పురుషులకు కూడా తెలీదు. అయితే ఈ దినోత్సవాన్ని నవంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. మన దేశంలో ఈ ఉత్సవాన్ని సేవ్ ఇండియన్ ఫ్యామిలీ అధ్వర్యంలో దేశమంతా జరుపుకుంటున్నారు ఈ అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యం మగవాళ్ళు, మగ పిల్లల అనారోగ్య సమస్యలపై దృష్టి సారించడం, లింగ వివక్ష లేని సమాజాన్ని సాధించటం, నానాటికీ తగ్గిపోతున్న మానవ విలువల్ని పెంచడం, స్త్రీ-లిపురుషుల మధ్య సానుకూల దృక్పథాన్ని పెంపొందించటం వంటివి ప్రధాన ఉద్దేశాలు. మన సమాజంలో ప్రతి మగాడూ, కర్షకుడిగా, కార్మికుడిగా, సైనికుడిగా, శ్రామికుడిగా, టీచర్‌గా, డాక్టర్‌గా, ఇంజినీర్‌గా, రాజకీయ నేతగా, సేవకుడిగా ఇలా ఎన్నో మార్గాల్లో సమాజ నిర్మాణంలో పాలు పంచుకుంటున్నారు. వారి సేవల్ని స్మరించే అవసరం ఎంతైనా ఉంది. అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ఆ అవకాశం కల్పిస్తోంది. మానవ సమాజ నిర్మాణంలో ఎంతో మంది మహా పురుషులు తమ జీవితాల్ని, సర్వస్వాన్నీ త్యాగం చేశారు. వారి త్యాగాల్ని ఈ రోజు మనం స్మరించుకొని, స్ఫూర్తి పొందుదాం.



మిత్రులందరికీ అంతర్జాతీయ పురుష దినోత్సవ శు భాకాంక్షలు

భారతదేశ ఉక్కు మహిళ ఇందిరాగాంధీ..

సంక్షేమం, అభివృద్ధికి మారుపేరు ఇందిర పాలన : నీలం మధు ముదిరాజ్..

నేడు సిద్దిపేట లో ఆమె జయంతి సందర్భంగా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం..





నవంబర్ 19. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. తన పరిపాలన దక్షతతో భారత దేశ ఉక్కుమహిళగా పేరుగాంచిన వీరవనిత మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. గురువారం ఇందిరాగాంధీ 109 వ జయంతి పురస్కరించుకొని చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో, పేదలకు ఆమె అందించిన సంక్షేమాని స్మరించుకుంటూ ఆమె చిత్రపటానికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ పేదలకు సంక్షేమం, అభివృద్ధిని దగ్గరికి చేసి భారతీయుల గుండెలో ఇందిరా గాంధీ పదిలంగా నిలిచిపోయారని తెలిపారు. ఆనాడు ఆ మహానేత ముందు చూపుతో చేపట్టిన సంక్షేమ పథకాల ఫలితంగా దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఇందిరమ్మ పాలన స్ఫూర్తితో తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు సంక్షేమాన్ని, అభివృద్ధిని అందిస్తు ఈరోజు సిద్దిపేట లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాని సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్టు నీలం తెలిపారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ సంగన్నగారి గోపాల్, దస్తగిరి, సందీప్ గౌడ్, నాయకులు ముత్తంగి అశోక్, దండోరా నరసింహ, సందీప్ యాదవ్, ముత్యాలు, వీరేష్, గణేష్, అనిల్ రంజిత్, కాంగ్రెస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమమే లక్ష్యంగా చారిత్రాత్మక సంస్కరణలు -- పాలడుగు వెంకటకృష్ణ

ఇందిరాగాంధీ జయంతి వేడుకల్లో ఘన నివాళులు.. దేశాభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడిన పాలడుగు వెంకటకృష్ణ..

మంత్రి సీతక్క గారి ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోకన్న గారి సూచనల మేరకు...

నవంబర్ 19. ఎం.నవీన్ మహాన్ న్యూస్ ప్రతినిధి. 9966132767. భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ, భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలను గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ విగ్రహానికి గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇందిరాగాంధీ కేవలం ఒక ప్రధానమంత్రి మాత్రమే కాదని, పేదలు, రైతులు, కార్మికులు, గిరిజనులు, మహిళల అభ్యున్నతిని కాంక్షించిన గొప్ప దార్శనిక నాయకురాలని కొనియాడారు. దేశంలో సామాజిక, ఆర్థిక సమానత్వం సాధించేందుకు ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు.లిలంబాడా సమాజానికి చారిత్రాత్మక గుర్తింపు.. ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలోని లంబాడా, బంజారా సమాజానికి చారిత్రాత్మక ప్రాధాన్యత కల్పించిన నిర్ణయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో 1976లో పార్లమెంటు ఆమోదించిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల ఉత్తర్వుల సవరణ చట్టం ద్వారా అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలంగాణ ప్రాంతానికి చెందిన లంబాడా, సుగాలి సమాజాలను ఎస్టీ జాబితాలో చేర్చారు. ఈ నిర్ణయం 1977లో అమల్లోకి వచ్చింది. ఈ చారిత్రాత్మక నిర్ణయం ద్వారా లంబాడా కుటుంబాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో రిజర్వేషన్ల వంటి అవకాశాలకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు. తరతరాలుగా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన బంజారా కుటుంబాల అభ్యున్నతికి ఈ గుర్తింపు ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిందన్నారు. నేడు తండాల్లో విద్యావంతులు, ఉద్యోగులు, ఉన్నత స్థానాలకు ఎదుగుతున్న ఎంతోమంది బంజారా బిడ్డల ప్రస్థానంలో ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. భూ సంస్కరణలతో పేదలకు భూమిపై హక్కు కల్పించే దిశగా అడుగులు..లి భారతదేశంలో భూస్వామ్య వ్యవస్థలో ఉన్న అసమానతలను తగ్గించేందుకు ఇందిరాగాంధీ ప్రభుత్వం భూ సంస్కరణలకు పెద్దపీట వేసిందని అన్నారు. భూమి కొద్దిమంది చేతుల్లోనే కేంద్రీకృతం కాకుండా భూ గరిష్ఠ పరిమితి విధానాలను బలోపేతం చేయడం, మిగులు భూములను గుర్తించి భూమిలేని పేదలకు పంపిణీ చేయడం వంటి చర్యలకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. 1972లో భూ గరిష్ఠ పరిమితులపై రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయాన్ని సాధించే ప్రయత్నాలు జరిగాయని, వ్యవసాయ భూముల పంపిణీలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యత లభించిందని తెలిపారు. భూమిలేని నిరుపేదలకు భూమి అందించాలనే ఆలోచన గ్రామీణ భారతదేశంలో సామాజిక మార్పునకు పునాదిగా నిలిచిందన్నారు. లిగిరిజన భూముల పరిరక్షణకు భూ బదలాయింపు నియంత్రణ చట్టం ప్రాధాన్యత.. గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల భూములు గిరిజనేతరుల చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ప్రాంతాల భూ బదలాయింపు నియంత్రణ నిబంధనలు (1959 నిబంధనకు 1970లో చేసిన సవరణ -- రెగ్యులేషన్ 1/70) కీలక పాత్ర పోషించాయని వివరించారు. గిరిజనుల భూములు, వారి జీవనాధారాలు, సంప్రదాయ హక్కులను పరిరక్షించేందుకు ఈ చట్టపరమైన వ్యవస్థ ఎంతో ముఖ్యమైనదని తెలిపారు. గిరిజనుల భూమి వారికి ఆస్తి మాత్రమే కాదని, అది వారి ఆత్మగౌరవం, సంస్కృతి, జీవనాధారమని పేర్కొన్నారు. లిఅటవీ హక్కుల చట్టం -- గిరిజనుల హక్కులకు మరో చారిత్రాత్మక గుర్తింపు..లి అటవీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తూ, అటవీ భూములపై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులు, ఇతర సంప్రదాయ అటవీ నివాసుల హక్కులను గుర్తించేందుకు 2006లో అటవీ హక్కుల గుర్తింపు చట్టం తీసుకువచ్చారు. ఈ చట్టం ద్వారా అర్హులైన అటవీ నివాసులకు సాగు భూములపై వ్యక్తిగత హక్కులు, సామూహిక అటవీ వనరులపై హక్కులు గుర్తించే





అవకాశం ఏర్పడింది. ఇది ఇందిరాగాంధీ కాలం నాటి చట్టం కాకపోయినా, గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం కొనసాగిన సామాజిక న్యాయ ప్రయాణంలో ఒక ముఖ్యమైన అడుగు అని పేర్కొన్నారు. లిఆహార భద్రత -- ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవనం..లి పేదరిక నిర్మూలన, ఆకలి నివారణ, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధనకు ఇందిరాగాంధీ హయాంలో హరిత విప్లవానికి ప్రోత్సాహం లభించిందని తెలిపారు. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం, ఆహార ధాన్యాల ఉత్పత్తి పెంపునకు చర్యలు తీసుకోవడం ద్వారా దేశం ఆహార సంక్షో...

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ని కలిసిన ఎమ్మెల్యే

పవార్ రామారావ్ పటేల్





మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక తేదీ :19-11-2026 నిర్మల్ జిల్లా ముధోల్ మండల ప్రతినిధి కత్తి దశరథ్. ఇండియన్ రోడ్స్ 85 వార్షికోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే జాతీయ రహదారి అనుసంధానం తో పాటు రోడ్ల కు నిధులు ఇవ్వాలని వినతి ముధోల్ నియోజకవర్గం లో రోడ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వడంతో పాటు, బాసర నుండి మాహుర్ జాతీయ రహదారి అనుసంధానానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి ఎమ్మెల్యే పవార్ రామారావ్ పటేల్ విన్నవించారు.గురువారం హైదరాబాదులో ని హైటెక్ సిటీలో నిర్వహించిన ఇండియన్ రోడ్స్ 85 వార్షిక సదస్సుకు కేంద్ర మంత్రి హాజరు కావడంతో ఎమ్మెల్యే పటేల్ ఆ కార్యక్రమంలో పాల్గొని సమస్యను తెలియజేశారు. బాసర త్రిబుల్ ఐటీ నుండి బిద్రేల్లి వరకు, అదేవిధంగా దేగాం నుండి బైంసా వరకు ఫోర్ లైన్ రహదారి పనులు ప్రారంభించాలన్నారు. బైంసా సమీపంలో ఉన్న సాత్ పుల్ వంతెన విస్తీర్ణాన్ని పొడిగించాలని కోరారు. వంతెన ఇరుకుగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని వాటి ని దృష్టిలో పెట్టుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా టెండర్ ప్రక్రియ పూర్తి అయినందున,బెల్ తరోడా నుండి నిర్మల్ వరకు జాతీయ రహదారి పనులు ప్రారంభించాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో రోడ్ల దుస్థితిని వివరించారు.

సైనిక చర్యపై రాజకీయ రగడ

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో రెవెన్యూ మంత్రి జగత్ సింగ్ నేగి చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారానికి దారితీశాయి. రాఫెల్ ఫైటర్ జెట్ల కొనుగోలు ధరపై అవినీతి ఆరోపణలు చేస్తూ..'ఆపరేషన్ సిందూర్' సమయంలో సైన్యం, రాఫెల్ పనితీరుపై ఆయన చేసిన వ్యాఖ్యలపై గురువారం సభలో తీవ్ర గందరగోళం నెలకొంది. మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష బీజేపీ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అసెంబ్లీ చర్చ సందర్భంగా మంత్రి జగత్ సింగ్ నేగి మాట్లాడుతూ.. రూ. 700 కోట్ల విలువైన రాఫెల్ యుద్ధ విమానాన్ని రూ. 2,300 కోట్లకు కొనుగోలు చేశారని, ఆ కొనుగోళ్లలో అవినీతి జరిగిందని ఆరోపించారు. అదేమైనా బంగారు, వెండి జెట్టా? అని ప్రశ్నిస్తూ.. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌పై అనుకున్న స్థాయిలో ఒత్తిడి తీసుకురాలేకపోయామని, పైగా మనకే కఠిన పరిస్థితులు ఎదురయ్యాయనే అర్థంలో వ్యాఖ్యానించారు.

అసెంబ్లీలో రగడ.. బీజేపీ వాకౌట్

మంత్రి వ్యాఖ్యలపై గురువారం అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిపక్ష బీజేపీ సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్, భారత సైన్యంపై చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని, మంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలని పట్టుబట్టారు. దీనిపై స్పందించిన మంత్రి జగత్ సింగ్ నేగి క్షమాపణ చెప్పేందుకు నిరాకరించారు. నవంబర్ 18 నాటి అసెంబ్లీ చర్చల రికార్డు కాపీని సభ ముందు ఉంచుతూ.. తాను తప్పుగా ఏమీ మాట్లాడలేదని, అప్పట్లోనే అభ్యంతరం చెప్పకుండా ఇప్పుడు క్షమాపణ ఎందుకు కోరుతున్నారని ప్రశ్నించారు. మంత్రి సమాధానంతో అసంతృప్తి వ్యక్తం చేసిన బీజేపీ ఎమ్మెల్యేలు సభ నుంచి వాకౌట్ చేశారు. సభ బయట, సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి జైరామ్ ఠాకూర్ తీవ్రంగా స్పందించారు. సైన్యం శౌర్యాన్ని, ఆపరేషన్ సిందూర్‌ను కించపరిచేలా మాట్లాడటం శోచనీయమని పేర్కొంటూ, ఈ వ్యాఖ్యలను ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు సమర్థిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు. బీజేపీ రాజ్యసభ సభ్యుడు హర్ష్ మహాజన్ కూడా మంత్రి వ్యాఖ్యలను ఖండిస్తూ, జాతీయ భద్రత, రక్షణ అంశాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

భారత ప్రజాస్వామ్యం పవిత్రమైనది..

న్యూఢిల్లీ: భారత ప్రజాస్వామ్య వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, ఎన్నికల్లో ఎదురయ్యే సవాళ్లు, ఓటములు ఉన్నప్పటికీ పోరాటాన్ని కొనసాగిస్తామని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయనే కారణంతో ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరిస్తే దేశ ప్రజాస్వామ్యానికి ముగింపు పలికినట్లేనని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలున్నాయని ఆరోపిస్తూ ఎన్నికలకు దూరంగా ఉండటం తమ పార్టీ విధానం కాదని తేల్చిచెప్పారు. రెండు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా చికాగో విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియపై తమకు ఉన్న అభ్యంతరాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, ప్రజాస్వామ్య వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఎన్నికల్లో పాల్గొనకుండా ఉంటే ప్రజలకు తమ గొంతు వినిపించే అవకాశం కోల్పోతామని అభిప్రాయపడ్డారు. ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయన్న ఆరోపణలతో ఎన్నికలను బహిష్కరిస్తే భారత ప్రజాస్వామ్యం అంతమవుతుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

అయ్యప్ప స్వాముల(కన్నె స్వామి) ఎం ఎల్ సి శంబి పూర్ రాజు మహా పడి పూజ మహోత్సవానికి గౌరవ తిథులుగా బి ఆర్ ఎస్ స్థానిక ఎమ్మెల్యే కె.పి వివేకానంద, పార్టీ అగ్ర నేతలు, ప్రజా ప్రతినిధులు.

మహాను న్యూస్ నవంబర్ 19 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ సర్కిల్ పరిధిలోని శంబిపూర్లో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు(కన్నె స్వామి) గారి నివాసంలో మాస్యశ్రీ అరుణ్ గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో కన్నుల పండువ గ జరిగింది ఈ మహా పడిపూజ మహోత్సవానికి ముఖ్య గౌరవ అతిథులుగా బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్. మాజీ మంత్రి వర్యులు శ్రీ తన్నీరు హరీష్ రావు, గారు హాజరై అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు మీ శ్రీనివాస్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ రావు, శాసనమండలి ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్సీ మధుసూదన్ చారి, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండారి ప్రకాష్, ముదిరాజ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మెల్యేలు కేపి వివేకానంద, మాధవరం కృష్ణారావు, గూడెం మహిపాల్ రెడ్డి, పాడి కౌశిక్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి,



ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్ కుమార్, నవీన్ రావ్, రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గ్యాదరి కిషోర్, చంటి క్రాంతి కిరణ్, మాజీ కార్పొరేషన్ సభ్యులు మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బాలు మల్లు, ఎర్రోళ్ల శ్రీనివాస్, మెదక్ మరియు పటాన్ చెరువు నియోజకవర్గ ఇన్చార్జి కాంటారెడ్డి, తిరుపతి రెడ్డి, ఆదర్శ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్, శంబి పూర్ కృష్ణ తదితరులు హాజరైనారు.